

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 3 | మార్చి | 2026 | పేజీలు : 8


# ఆనందంగా... ఆడేద్దాం



నేడు రంగుల కేళీ...

ఘనంగా కామదహనం

రసాయన రంగులు వద్దు

సహజ రంగులే ముద్దు

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మార్చి 02, మేజర్ న్యూస్:** కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ ఇష్టంగా నిర్వహించుకునే పండుగ హోలీ. పండగను సంబురంగా నిర్వహించుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సాయంత్రం కామదహన వేడుకలు ఆనందోత్సహాల మధ్య నిర్వహించుకున్నారు. హోలీకి ముందు రోజు కామదహనం చేయడం అనవాయితీగా మిగతా 2లో..

## నేటి నుండి నాగులమ్మ మహా జాతర



7 లో

ఆదివాసీ పూజారులు ,వడ్డెలతో ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు

నాగులమ్మ ను తర తరాలుగా ప్రకృతి దేవత గా ఆరాధిస్తున్న ఆదివాసీ పూజారులు

మార్చ్ 5 న నిండు జాతర,నాగులమ్మ పగిడిద్ద రాజు ల కళ్యాణం,అగ్నిగుండాలు

అలరించనున్న ఆదివాసీ దింసా,గుస్సాడి నృత్యాలు

కార్య క్రమాలను వెల్లడించిన బాడిశ రామకృష్ణ స్వామి

## ఎండాకాలంరాక ముందే ఎండిపోయిన బోర్లు

చివరి ఆయకట్టుకు నీరు ఎలా?

పాడి గేదెలకే పరిమితమయ్యే పరిస్థితి

2 లో



## అడవి తల్లి దీవెన.... గుంజేడు ముసలమ్మ జాతర!



ప్రకృతి ఒడిలో ఆధ్యాత్మికత

ఈ జాతర కేవలం మొక్కుల పండుగే కాదు గిరిజన సంస్కృతికి అద్దం పట్టే వేదిక

ఈనెల 4 నుండి గుంజేడులో మహాజాతర

ఈ ఏడాది భక్తులు పెరిగే అవకాశం ఏర్పాట్లు పూర్తి, దేవాదాయ శాఖ

2 లో





6 లో

## కొమ్మాల జాతరకు పటిష్ట బందోబస్తు

ఇద్దరు ఏసీపీలు,10 మంది సీఐలు, 15 మంది ఎస్ఐలతో పర్యవేక్షణ

జాతర ప్రాంగణంలో విధులు నిర్వహించనున్న 230 మంది కానిస్టేబుళ్లు

100 సీసీ కెమెరాలతో పటిష్ఠ నిఘా

ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు

నర్సంపేట కు వెళ్ళే వాహనాలు మచ్చాపూర్ పల్లారుగూడ మీదుగా దారిమళ్లింపు

ప్రభల తరలింపులో గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు

మామునూరు ఏసిపి - వెంకటేష్

గీసుగొండ సీఐ - డి.విశ్వేశ్వర్

# అడవి తల్లి దీవెన.... గుంజేడు ముసలమ్మ జాతర!

**ప్రకృతి ఒడిలో ఆధ్యాత్మికత**

**ఈ జాతర కేవలం మొక్కుల పండుగే కాదు**

**గిరిజన సంస్కృతికి అద్దం పట్టే వేదిక**

**ఈనెల 04 నుండి గుంజేడులో మహాజాతర**

**ఈ ఏడాది భక్తులు పెరిగే అవకాశం**

**ఏర్పాట్లు పూర్తి, దేవాదాయ శాఖ**




కొత్తగూడ,మార్చి 02 (మేజర్ న్యూస్ (సూర్య): కొత్తగూడ మండలంలోని దట్టమైన అటవీ ప్రాంతం.. ప్రకృతి ఒడిలో పరవశించే ఆధ్యాత్మిక కేంద్రం గుంజేడు. ఇక్కడ కొలువైన శ్రీ ముసలమ్మ అమ్మవారు భక్తుల పాలిట కల్పవల్లిగావిరాజిల్లుతున్నారు రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ వనదేవత జాతర నేడు అత్యంత వైభవంగా ప్రారంభంకానుంది.నాడు ఆదివాసీల ఇలవేల్పుగా వెలసి.. నేడు అందరి మొక్కులు తీర్చే దేవతగా కొలువు దీరిన మహిమగల తల్లి శ్రీముసలమ్మ దేవత. నిత్యం భక్తులు కోరిన కోర్కెలు తీర్చి మొక్కులుపొందుతోంది. శ్రీముసలమ్మ జాతరకు దేవాదాయ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మార్చి 04 నుంచి 06వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఈ జాతర కు భారీగా భక్తులు తరలిరానున్నారు.

## ఇక్కడి స్థల పురాణం ఏం చెప్తుతుంది



ఈ ప్రాంతం ఏజెన్సీ కావడంతో చుట్టూ దట్టమైన అడవి, పక్కనే సెలయేరు... పారుతుంటే చూడటానికి ఆహ్లాదాన్ని అందిస్తూ ఆ దేవత తన్మయత్నంలో మునిగిపోతూ ఆధ్యాత్మికత ను ప్రతిబింబించే విదముగా కొత్తగూడ మండలం గుంజేడులో శ్రీములనమ్మ దేవత వెలసింది. జీవనోపాది కోసం చత్తీస్ గడ్ రాష్ట్రంలోని బస్తర్ జిల్లా నుంచి తల్లిదండ్రులతో కలిసి వచ్చిన శ్రీముసలమ్మ, తన చెల్లెలు ముత్యాలమ్మ గోదావరి దాటి తమకు అనువైన ప్రాంతం కోసం వెతుకుంటూ వస్తున్న క్రమంలో గుంజేడు ప్రాంతానికి రాగానే దోపిడి దొంగలు వారి నుంచి ధనం,బంగారు దోచుకునేందుకు వెంటపడ్డారు. వారితో శ్రీముసలమ్మ, ముత్యాలమ్మ విరోచ్చితంగా పోరాడుతున్న సమయంలో ముత్యాలమ్మ వీరమరణం పొందగా, శ్రీమునలమ్మ వారి (దోపిడీ దొంగల) నుంచి తప్పించుకునే క్రమంలో గుంజేడు ప్రాంతంలోని గుట్టలోకి వెళుతుంది. చాలాకాలం తరువాత తోలెం వంశీయుల కలలో కనిపించి నేను గుట్టలో కొలువై ఉన్నాను. నన్ను కొలిస్తే మీ కోరికలు తీరుస్తాను.. మీకు సుఖ, సంతోషాలు అందిస్తానుని చెబుతుంది. మరుసటి రోజు వారు వెళ్లి వెతకగా కుంకుమ భరిణి రూపంలో అమ్మవారు కనిపించారు. కుంకుమ భరణను తీసుకువచ్చి గుంజేడు వాగు సమీవంలో ప్రతిష్ఠించి పూజలు చేస్తున్నారు. ఆనాటి నుండి నేటి వరకు శ్రీముసలమ్మ దేవత మహిమలు ఇతర ప్రాంతాలకు వ్యాపించడంతో అన్ని వర్గాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీముసలమ్మ దేవతను కొలుస్తున్నారు. ఈ దేవాలయానికి తోలెం వంశీయులే పూజారులుగా ఉంటున్నారు. ఆలయం పక్కనే శ్రీముసలమ్మ చెల్లెలు ముత్యాలమ్మ తల్లి గుడిని ఏర్పాటు చేశారు. దేవాలయం సమీపంలో ప్రవహించే వాగు నీటిని తీసుకెళ్లి కొందరు ఇళ్లలో చల్లుకుంటారు. రైతులు తీసుకువెళ్లి పొలాలల్లో చల్లుకుంటే పంట మంచి దిగుబడి వస్తుందని చెబుతుంటారు.శ్రీముసలమ్మ జాతర సందర్భంగా గుంజేడు గ్రామంలో మట్టి ఇళ్లను అలికి రంగులు వేసుకుని ముగ్గులు వేసుకుని ముస్తాబు చేసుకుంటారు. మొదటి రోజు సాయంత్రం గుంజేడు గ్రామస్థులు ముత్యాలమ్మ దేవతకు బోనాలు సమర్పిస్తారు. గురువారం పడిగలు పట్టుకుని గుట్టకు వెళ్లి శ్రీముసలమ్మ దేవతను తీసుకువచ్చి గుడిలో ప్రతిష్ఠిస్తారు. శుక్రవారం భక్తులు శ్రీముసలమ్మను దర్శించుకుంటారు.ముసలమ్మ అమ్మవారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని ప్రగాఢ నమ్మకం, మరి ముఖ్యంగా సంతానం లేని వారికి సంతాన భాగ్యం కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం పోసి, పసుపు, కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. మేడారం తరహాలోనే ఇక్కడ కూడా బెల్లాన్ని (బంగారం) నైవేద్యంగా సమర్పిస్తారు. అలాగే తాము పండించిన పంటను కూడా నైవేద్యంగాఇవ్వడం విశేషం. ఆ సాయంత్రమే శ్రీముసలమ్మ దేవత వనప్రవేశంతో జాతర ముగుస్తుంది.అందంగా ముస్తాబైన దేవాలయం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో గుడి ప్రాకారానికి రంగులు వేయించారు. విగ్రహాలకు రంగువేసి ముస్తాబు చేశారు. భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీములసమ్మ దేవతను దర్శించుకోవాలని ఉత్సవ కమిటీ చైర్మన్ భూర్క సరేందర్, ఈవో అనిల్, పూజారులు తోలెం చిన్న నర్సయ్య, వెంకటేశ్వర్లు, తోలెం వెంకన్న. కిరణ్ కుమార్, తోలెం నవీన్, తోలెం రాంబాబు, స్థానిక సర్పంచ్ తోలెం అనంతరావు కోరుతున్నారు.



# ఆనందంగా... ఆడేద్దాం

మొదటి పేజీ తరువాయి..

వస్తుంది. ఇంటింటా తిరిగి సేకరించిన పిడకలు, కర్రలను గ్రామ, పట్టణాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద పేర్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నెయ్యి పోస్తూ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు.మంగళవారం హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు పిల్లలు, యువత , పెద్దలు సిద్ధమయ్యారు.

## ఉమ్మడి జిల్లాలో.....

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా హోలీ పండుగ నేడు నిర్వహిస్తుండగా మరి కొన్ని ప్రాంతాలలో చంద్ర గ్రహణం ఉంది కనుక బుధవారం నిర్వహించుకోవాలనిఅర్చకుల పేరు మీద సామాజిక మాధ్యమాలలో వైరల్ కావడంతో ఉమ్మడి జిల్లాలో కొన్ని ప్రాంతాలలో బుధవారం నిర్వహిం చుకోవడానికి సిద్దమయ్యారు. ప్రభుత్వ పరంగా మంగళవారం హోలీ పండుగను పురస్క రించుకొని సెలవు దినంగా ప్రకటించారు. అయితే ధరలు గతంలో కంటే కాస్త పెంచి వినియోగదారులకు, విక్రయదారులకు విక్రయిస్తున్నారు.

# ఎండాకాలంరాక ముందే ఎండిపోయిన బోర్లు

**చివరి ఆయకట్టుకు నీరు ఎలా?**

**పాడి గేదెలకే పరిమితమయ్యే పరిస్థితి**

కొడకండ్ల,మార్చి 02 మేజర్ న్యూస్ (సూర్య ): జనగామ జిల్లా కొడకండ్ల మండలం బోడోనికుంట తండాలో సాగునీటి ఎద్దడి రైతులను కన్నీటి పర్యంతం చేస్తోంది. ఇంకా ఎండాకాలం పూర్తి స్థాయిలో మొదలవ్వకముందే భూగర్భ జలాలు అడుగంటి బోర్లు చుక్క నీరు పోయకపోవడంతో పచ్చని పంటలు కళ్లముందే ఎండిపో తున్నాయి. తండాకు చెందిన రైతు ధరావత్ సొంమ్లు తనకున్న రెండు ఎకరాల్లో ఎంతో ఆశతో వరి సాగు చేయగా, పంట పొట్ట దశకు





వచ్చేసరికి బోరు ఎండిపోయింది. సాగునీరు అందక ఎండిపోతున్న వరిని చూసి తట్టుకోలేక, చేసేదేమీ లేక ఆ రైతు తన పశువులను పొలంలో మేతకు వదిలేశారు. ‘ అప్పు తెచ్చి లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి సాగు చేస్తే, చివరికి పంట మూగజీవాలకు మేతగా మారిందంటూ‘ ఆ రైతు గుండెలు బాదుకుంటున్నారు. అప్పుల పాలైన తనను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతు ధరావత్ సొంమ్లు వేడుకుంటున్నారు.

# త్వరితగతిన దివ్యాంగులకు కార్డులు జారీ చేయాలి

**దివ్యాంగజన సశక్తీకరణ విభాగం కార్యదర్శి వి. విద్యావతి**

**ఆస్పిరేషన్ జిల్లాల్లో దివ్యాంగులకు యూనిక్ డిసెబిలిటీ గుర్తింపు కార్డుల జారీపై వీడియో కాన్ఫరెన్స్**





భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 02 మేజర్ న్యూస్: త్వరితగతిన దివ్యాంగులకు కార్డులు జారీ చేయాలని దివ్యాంగజన సశక్తీకరణ విభాగం కార్యదర్శి వి. విద్యావతి అన్నారు.సామాజిక న్యాయం , సాధికారత మంత్రిత్వ శాఖ పరిధిలోని దివ్యాంగజన సశక్తీకరణ విభాగం కార్యదర్శి వి. విద్యావతి సోమవారం న్యూఢిల్లీ నుండి ఆస్పిరేషన్ జిల్లాల్లో కొనసాగుతున్న దివ్యాంగులకు ప్రత్యేక గుర్తింపు కార్డుల జారీ కార్యక్రమంపై వీడియో సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆస్పిరేషన్ జిల్లాల్లో దివ్యాంగులకు ప్రత్యేక గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియ, నమోదు పురోగతి, ఎదురవుతున్న సమస్య లు, ప్రభుత్వ పథకాల లబ్ధి అందించే విధానంపై సమగ్రంగా చర్చించారు. ఈ గుర్తింపు కార్డుల ద్వారా దివ్యాంగులు వివిధ ప్రభుత్వ పథకాలు, రాయితీలు, సేవలను సులభంగా పొందగలరని తెలిపారు. దేశవ్యాప్తంగా ఆస్పిరేషన్ జిల్లాల్లో ఉన్న ప్రతి దివ్యాంగుడికి త్వరితగతిన గుర్తింపు కార్డులు జారీ చేయాలని, సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కార్యదర్శి సూచించారు. రాబోయే రెండు నెలల్లో నమోదు చేసుకున్న ప్రతి దివ్యాంగుడికి గుర్తింపు కార్డు మరియు సదరం ధ్రువీకరణ పత్రం అందేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర అధికారులకు, జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు పురోగతిని రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రధాన కార్యనిర్వాహక అధికారి దివ్య దేవరాజన్ వివరించారు. ముఖ్యంగా భూపాలపల్లి జిల్లాలో చేపడుతున్న ప్రత్యేక చర్యలను వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కార్యదర్శి అభినందిస్తూ, ఇతర రాష్ట్రాలు కూడా ఇదే విధానాన్ని అనుసరించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు పాల్గొన్నారు.



## అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)గా వై.వి. గణేష్ విధుల్లో చేరిక

వరంగల్ టౌన్, మార్చి 2, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో ఇటీవల జరిగిన ఐఏఎస్ అధికారుల బదిలీల నేపథ్యంలో వై.వి. గణేష్ హనుమకొండ జిల్లా నుంచి వరంగల్ జిల్లాకు అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)గా బదిలీపై సోమవారం విధుల్లో చేరారు. విధుల్లో చేరిన అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆ మొక్కను స్వీకరించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో స్థానిక సంస్థల పనితీరును సమగ్రంగా సమీక్షిస్తూ ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

# ఈఎల్ఎస్ఆర్ పరిసరాలు పరిశుభ్రం గా ఉండేలా చర్యలు తీసుకోవాలి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**ఈ ఎల్ ఎస్ ఆర్ పరిధి ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది తో నీటి సరఫరా తీరు పై సమీక్ష**



వరంగల్ టౌన్, మార్చి 2, మేజర్ న్యూస్ సూర్య: ఈ ఎల్ ఎస్ ఆర్ ట్యాంక్ లు గల పరిసరాలు పరిశుభ్రం గా ఉండేలా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్ అధికారులు నీటి సరఫరా సిబ్బంది తో ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు మేయర్ తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నగర పరిధి లోని 11 వ డివిజన్ పరిధి లోగల ఐ హాస్పిటల్ వాటర్ ట్యాంక్, కే ఎం సి హాస్పిటల్ లో గల ఈ ఎల్ ఎస్ ఆర్, 24 వ డివిజన్ మట్టేవాడ ప్రాంతం లో గల ఈ ఎల్ ఎస్ ఆర్ తో పాటు 28 వ డివిజన్ లోని గాయత్రీ ఆలయం సమీపం లో గల ఈ ఎల్ ఎస్ ఆర్ లకు చెందిన వర్క్ ఇన్స్పెక్టర్లు లైన్ మెన్, ఏ ఈ లు, డి ఈ లు, ఈ ఈ లతో సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. సమ్మర్ ను దృష్టిలో ఉంచుకొని ఆయా ఈ ఎల్ ఎస్ ఆర్ ల వాటర్ ఫిల్లింగ్ సమయాలను సమన్వయం చేసుకుంటూ ట్యాంక్ లను నింపాలని, రెగ్యులర్ గా సూచించిన సమయం ప్రకారం నీటి సరఫరా చేయాలని పేర్కొన్నారు. లైన్ మెన్ లు నిరంతరం ఒకరి తో మరొకరు పరిస్థితులకు అనుగుణం గా ఆయా ఈ ఎల్ ఎస్ ఆర్ లను ఫిల్లింగ్ చేసుకోవాలని, లైన్ మెన్ లు వారికి కేటాయించిన పరిధి లో నీటి లీకేజీ లను అరికడుతూ హ్యాండ్ బోర్ పంపు లకు మరమత్తు పనులు చేయించి వినియోగం లోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ ఎల్ ఎస్ ఆర్ లు ఉండే ఆవరణ పరిశుభ్రం గా ఉండేలా చూస్తూ సరిఅయిన లైటింగ్ ఏర్పాటు ఉండేలా చూసుకుంటు నీటి సరఫరా లో జాప్యం లేకుండా నిర్ణీత సమయానికి ప్రజలకు నీటి సరఫరా జరిగేలా చూడాలని మేయర్ తెలిపారు. సమావేశం లో ఈ ఈ లు రవి కుమార్, సంతోష్ బాబు, డి ఈ లు రాజ్ కుమార్, సతీష్ , రాగి శ్రీకాంత్ ,మొజామిల్ ఏ ఈలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడిన వ్యక్తి శ్రీపాదరావు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 02 మేజర్ న్యూస్: ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడిన వ్యక్తి మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు .మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు 89వ జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దుద్దిల్ల శ్రీపాద రావు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, నిష్పక్షపాతంగా వ్యవహరించిన గొప్ప ప్రజానాయకుడని పేర్కొన్నారు. స్పీకర్ హోదాలో ఆయన చూపిన క్రమశిక్షణ, పారదర్శకత, నైతిక విలువలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన చిరస్మరణీయులని అన్నారు.యువత ఆయన సేవాభావం, నాయకత్వ లక్షణాలు, ప్రజాసేవ పట్ల నిబద్ధతను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీవో హరికృష్ణ జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు గౌడ్ లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్లో ఘనంగా దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుక



వరంగల్ , మార్చి 2, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కలెక్టరేట్లో సోమవారం మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేశ్, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీవోలు ఉమారాణి, సుమ, వివిధ శాఖల అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లా డుతూ దుద్దిళ్ల శ్రీపాదరావు ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన నాయకుడని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తిగా ఆయన గుర్తుండిపోతారని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమించిన ప్రజానాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. యువత ఆయన ఆలోచనలు, సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.దుద్దిళ్ల శ్రీపాదరావు మంథని అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించి పలుమార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని పొందారు. మంథని ప్రాంత అభివృద్ధి, పేదల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు ప్రజల్లో చిరస్మరణీయంగా నిలిచాయని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓ ను సస్పెండ్ చేయాలి

### కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

భూపాలపల్లి టౌన్, మార్చి 2, మేజర్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిట్స్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, మూసి వేసిన పాఠశాలకు అనుమతులు ఇచ్చిన చిట్యాల ఎంఈఓను సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సొతుకు ప్రవీణ్ కుమార్ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ బిట్స్ పాఠశాల యాజమాన్యం మరో బ్రాంచ్ కోసం పది సంవత్సరాల నుండి మూసివేసిన శాంతినికేతన్ పాఠశాలకు అనుమతులు తీసుకొని జిల్లా ప్రజలను, అధికారులను మోసం చేశారని అన్నారు. చిట్యాల ఎంఈఓ భూపాలపల్లి మండల ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న క్రమంలో బిట్స్ పాఠశాల యాజమాన్యంతో కుమ్మక్కై అవినీతికి పాల్పడి నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలకు గుర్తింపు ఇచ్చారని తెలిపారు. వెంటనే ఎంఈఓను సస్పెండ్ చేయాలని, శాంతినికేతన్ పాఠశాల పర్మిషన్ తీసుకొని బిట్స్ పాఠశాల అని చెప్పి విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేసి పాఠశాల నడుపుతున్న పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పలుసార్లు జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిట్స్ యాజమాన్యం శాంతినికేతన్ పాఠశాల పేరు మీద పర్మిషన్ తీసుకొని ఆ పాఠశాల పేరు మీద కాకుండా బిట్స్ పాఠశాల బోర్డు పెట్టి ఆ పేరు మీదనే



టై, బెల్ట్, ఫీ రసీదులు, స్టడీ, టీసీలు ఇస్తున్నారని దీనివల్ల భవిష్యత్తులో విద్యార్థులు భవిష్యత్తును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కావున వెంటనే ఎంఈఓ, బిట్స్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, రాజుల శివకుమార్, పవన్ రాజేశ్వరి పాల్గొన్నారు.

# సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు ముందుకు సాగాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి మార్చ్ 2 (మేజర్ న్యూస్): సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగి పదవ తరగతి ఫలితాల్లో అద్భుత విజయాలు సొంతం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 10వ తరగతి ఉత్తమ ఫలితాల సాధనపై విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సబ్జెక్టుల వారీగా విద్యార్థుల ప్రతిభను విశ్లేషించి, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా గణితం, సైన్స్, ఇంగ్లీషు వంటి ప్రధాన సబ్జెక్టుల్లో తక్కువ మార్కులు సాధిస్తున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో రోజువారీ పరీక్షలు, వారాంత మోడల్ పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు





సన్నద్ధం చేయాలని తెలిపారు. పరీక్షలు అంటే భయం కలగకుండా, ఆత్మవిశ్వాసంతో నిర్భయంగా వ్రాసేలా ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ధైర్యం నింపాలని సూచించారు. తల్లిదండ్రులతో సమన్వయం పెంచి విద్యార్థుల హాజరు, అభ్యసన పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. జిల్లాను ఉత్తమ ఫలితాల సాధనలో ముందంజలో నిలిపేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ జిల్లాలోని పదో తరగతి పరీక్షలకు హాజరు కాబోతున్న విద్యార్థులకు పరీక్షలు సన్నద్ధం కావడానికి పలు సూచనలు, ఆల్ ది బెస్ట్, శుభాకాంక్షలు తెలిపే విజయపథ సందేశ లేఖలను విద్యార్థిని విద్యార్థులకు అందచేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యభట్ట స్కూల్ యాజమాన్యంపై కలెక్టర్ కు ఫిర్యాదు

### తన కుమారుని పై అత్యాయత్నానికి
### కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి
### ఈ సంఘటనపై ప్రత్యేక దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేయాలని
### జిల్లా కలెక్టర్ కు విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదు

తొర్రూర్ మార్చి 2 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఆర్యభట్ట ప్రైవేట్ పాఠశాల లో చదువుతున్న పెద్దవంగర మండలానికి చెందిన ధారావత్ హర్షవర్ధన్, ను పై పాఠశాల యాజమాన్యం అత్యాయత్నానికి ప్రయత్నించిందని, సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ సెల్ లో విద్యార్థి తండ్రి ధారావత్ సురేష్ తల్లి అనిత, ఆర్యభట్ట పాఠశాల కరస్పాండెంట్ పై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదులో ఆర్యభట్ట స్కూల్లో తన కుమారుడి పైన జరిగిన అత్యాయత్నం పై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని అదేవిధంగా పాఠశాల కరస్పాండెంట్ తన ధన బలంతో రాజకీయ పలుకుబడితో ఈ ఘటనను పక్క దారి పట్టిస్తున్నారని, అధికారులకు,



ముడుపులు అప్పజెప్పి కేసు పై సాక్షాదారాల్లేకుండా చేయుటకు ప్రయత్నిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. కావున ఈ ఘటనపై న్యాయ విచారణ చేపట్టి ఆర్యభట్ట కరస్పాండెంట్ మధుకర్ రెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు చేసి, పాఠశాలను మూసివేయాలని, విద్యార్థి తల్లిదండ్రులు, పత్రికా ప్రకటనలో తెలిపారు.



# వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్
### వేసవిలో తాగునీటి సరఫరాపై మిషన్ భగీరథ, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష

హనుమకొండ, మార్చి 2, మేజర్ న్యూస్ సూర్య: వేసవికాలాన్ని దృష్టిలో ఉంచు కుని జిల్లాలో తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో తాగునీటి సరఫరాపై మిషన్ భగీరథ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గత వేసవిలో జరిగిన నీటి వినియోగం, ఎల్ఎండీ నుంచి నీటి అందుబాటు, చలివాగు నుంచి ధర్మసాగర్ పంపు హౌస్కు నీటి పంపింగ్, అక్కడి నుంచి జిల్లాకు నీటి సరఫరా వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా పరంగా రాష్ట్రంలో మూడో స్థానంలో ఉన్నట్లు అధికారులు వివరించారు. జిల్లాకు నీరు సరఫరా అయ్యే మూడు సెగ్మెంట్ల వివరాలు, రోజువారీ సరఫరా స్థితి తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు.జిల్లాలో తాగునీటి సరఫరాకు సంబంధించిన రిజర్వాయర్లలో నీటిమట్టం తగ్గకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పైపులైన్లలో లీకేజీలు లేకుండా ముందస్తు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. తాగునీటి సరఫరా కోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ చలమారెడ్డి, ఈఈలు రామాంజనేయులు, రామ్ కుమార్, గాయత్రి, డీఈలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వీధి విక్రయదారుల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, మార్చి 2, మేజర్ న్యూస్ సూర్య: వీధి విక్రయదారుల ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వై.వి. గణేష్ తో కలసి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అమలు అవుతున్న ప్రధాన మంత్రి స్వనిధి పథకం జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. పట్టణ ప్రాంతాల్లో జీవనోపాధి సాగిస్తున్న వీధి విక్రయదారులకు ఆర్థిక సహాయం అందించే ఉద్దేశంతో అమలు చేస్తున్న ఈ పథకం కింద లబ్ధిదారులకు మొదటి విడతగా రూ.10,000, రెండవ విడతగా రూ.20,000, మూడవ విడతగా రూ.50,000 రుణాలు మంజూరు నేపథ్యంలో మున్సిపాలిటీ వారీగా రుణాల పంపిణీ, తిరిగి చెల్లింపుల పురోగతి, కొత్త అర్హుల గుర్తింపు, డిజిటల్ లావాదేవీల ప్రోత్సాహం తదితర అంశాలపై జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. వీధి విక్రయదారుల ఆర్థిక స్వావలంబనకు ఈ పథకం మరింత ఉపయోగకరంగా మారేలా అన్ని మున్సిపాలిటీలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రుణాల పంపిణీతో పాటు సకాలంలో తిరిగి చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని, అర్హులైన ప్రతి వీధి విక్రయదారునికి పథకం లబ్ధి చేకూరేలా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి, నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్లు, జిల్లా లీడ్ బ్యాంకు ప్రతినిధి, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



## కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 02 మేజర్ న్యూస్:ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 65 దరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఆయా దరఖాస్తులను అధికారులు జాప్యం చేయక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యా లయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అందువల్ల అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ లో శ్రీపాదరావు జయంతి వేడుకలు

ములుగు, సూర్యప్రతినిధి మార్చి 2 (మేజర్ న్యూస్) : సోమవారం కలెక్టరేట్ లో స్వర్గీయ డి. శ్రీపాదరావు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా పనిచేసిన ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా శ్రీపాదరావు జయంతిని నిర్వహించడం గౌరవకరమైన విషయమని పేర్కొన్నారు. ఆయన సేవలు, ప్రజాస్వామ్య పరిరక్షణలో చూపిన అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, డిపిఆర్ ఓ రఫిక్, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్ బాబు, మంజుల, శివకుమార్, కలెక్టరేట్ పరిధిలోని కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి మార్చి 2 (మేజర్ న్యూస్): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేసేవిధంగా చూడాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్ మహేం





దర్ జి, సంపత్ రావు లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 59 దరఖాస్తు రాగా వాటిలో భూ సమస్యలు 14, ఇందిరమ్మ ఇండ్లు 14, పెన్షన్ 14, ఉద్యోగల కల్పన 04, ఇతర శాఖలకు సంబంధించినవి 13 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు వారి స్థాయిలో ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తు పై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం, పెండింగ్ వంటి అంశాలను సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు, ఎంపిఓ లు, హౌసింగ్ అధికారులతో



సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకునే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ లెవెల్ పూర్తి అయిన ఇళ్లను వెంటనే మిగతా పనులు పూర్తి అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులు ఫీల్ విజిట్ చేసి గృహ ప్రవేశానికి సిద్ధం చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అన్ని పనులు పూర్తయిన ఇండ్లను వారానికి 10 చొప్పున గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు, మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపిఓ లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మాల జాతరకు పటిష్ట బందోబస్తు



**ఇద్దరు ఏసీపీలు,10 మంది సీఐలు,15 మంది ఎస్ఐలతో పర్యవేక్షణ**

**జాతర ప్రాంగణంలో విధులు నిర్వహించనున్న 230 మంది కానిస్టేబుల్లు**

**100 సీసీ కెమెరాలతో పటిష్ఠ నిఘా**

**ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు**

**నర్సంపేట కు వెళ్ళే వాహనాలు**

**మచ్చాపూర్ పల్లారుగూడ మీదుగా దారిమల్లింపు**

**ప్రభల తరలింపులో గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు**

**మామునూరు ఏసిపి - వెంకటేష్ గీసుగొండ సీఐ - డి.విశ్వేశ్వర్**

గీసుగొండ మార్చి 02 మేజర్ న్యూస్ (సూర్య)నేటి నుండి జరిగే కొమ్మాల జాతరకు పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు గీసుకొండ సీఐ డి.విశ్వేశ్వర్ తెలిపారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రిత్ సింగ్ ఉత్తర్వుల మేరకు డీసీపీ ఈస్ట్ జోన్ అంకిత్ కుమార్ పర్యవేక్షణలో జాతరకు పటిష్టమైన భద్రత చర్యలు ఏర్పాటు చేసినట్లు గీసుగొండ సీఐ డి.విశ్వేశ్వర్ తెలిపారు.బందోబస్తులో ఇద్దరు ఏసీపీలు,10 మంది సీఐ లు,15 మంది ఎస్ఐలు,230 మంది కానిస్టేబుల్ మొత్తం 257 సిబ్బందితో ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గతంలో జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియంత్రణతో పాటు ఎలాంటి అల్లర్లు ,గొడవలు, ప్రమాదాలు జరగకుండా ఉండే విధంగా పోలీస్ శాఖ తరపున అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ పేర్కొన్నారు.జాతరకు వచ్చే భక్తులకు సరిపడా పార్కింగ్ సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పోలీసు బందోబస్తును పర్యవేక్షించుట కోసం కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయడంతో పాటు సర్వైలెన్స్ టీమ్ లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యం, దొంగతనాలు జరగకుండా సిసిఎస్,క్రైమ్ టీములు మఫ్టీలో ఉంటాయని,వేసవి కాలం కావడంతో ఎటువంటి ఫైర్ యాక్సిడెంట్లు జరగకుండా ఉండే విధంగా చర్యలు తీసుకుంటూ అత్యవసర సర్వీస్ లపై అంబులెన్స్,ఫైర్ వాహనాలను ఏర్పాటు చేశామన్నారు.బందోబస్తును రెవెన్యూ, మెడికల్,ఎండోమెంట్, ఎలక్ట్రిసిటీ మరియు ఇతర శాఖల సమన్వయ సహకారంతో పోలీసు శాఖ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.దీనిలో భాగంగా ఎటువంటి నేరం జరిగిన పసిగట్టే విధంగా దాదాపు 100 సీసీ కెమెరాలతో పాటు 360 డిగ్రీస్ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు.అదే కాకుండా ప్రభ బండ్లను నిర్వహించే నిర్వాహకులకు ముందస్తుగా ఎటువంటి శాంతి పద్ధతులకు భంగం వాటిల్లకుండా ఉండేవిధం గా పోలీసు శాఖ నోటీసులు జారీ చేశామని,అయినప్పటికీ ఎటువంటి సంఘటన ఏదైనా జరిగినట్లయితే దానికి కారణమైన వ్యక్తులను గుర్తించి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అంతేకాక గతంలో జరిగిన ట్రాఫిక్ అంతరాయాన్ని దృష్టిలో ఉంచుకొని ఎటువంటి అంతరాయం తలెత్తకుండా 3వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 4వ తేదీ రాత్రి వరకు వరంగల్ నుండి నర్సంపేట వైపు వెళ్లే లేదా వచ్చే వాహనాలను దారి మళ్లించి మచ్చాపూర్,పల్లరిగూడ, మొండ్రాయి,కొత్తపల్లి,ఉప్పరపల్లి, కోనాపురం,చెన్నారావుపేట మీధగా నర్సంపేట వెళ్ళేలా దారి మళ్లించినట్లు తెలిపారు.ప్రయాణికుల,ప్రజలు సహకరించాలని సూచించారు.

# రాసలీలల రాజయ్య రాజకీయాలు మానుకో



**రాజయ్య వల్ల నియోజవర్గానికి చెడ్డ పేరు వచ్చింది**

**రాజయ్యకు చిన్నమెదడు చితికి పోయింది**

**కడియం శ్రీహరి వల్లనే తలెత్తుకు తిరుగుతున్నాం**

**జిల్లా గ్రంధాలయ ఛైర్మెన్ మారుజోడు రాంబాబు, మున్సిపల్ చైర్మెన్ తాటికొండ వినయ్ కుమార్**

స్టేషన్ ఘనపూర్, మార్చి02,మేజర్ న్యూస్ (సూర్య):రాసలీలల రాజయ్య రాజకీయాలు మానుకోవాలని జిల్లా గ్రంధాలయ ఛైర్మెన్ మారుజోడు రాంబాబు, మున్సిపల్ ఛైర్మెన్ తాటికొండ వినయ్ కుమార్ అన్నారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడారు.రాంబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి సభ్యత సంస్కారం ఉందని అవేమి రాజయ్యకు లేవని అయన ఇంకా మారాలని హితావుపలికారు.ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ వద్ద 5 కోట్లు తెచ్చుకొని టీఆర్ఎస్ పార్టీలో చేరిన నీచపు చరిత్ర రాజయ్యదని నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్న మంచి చరిత్ర ఎమ్మెల్యే కడియం శ్రీహరిదని పేర్కొన్నారు .రాజయ్యకు చిన్నమెదడు చితికిపోయిందని ఆయనకు ఈ నియోజకవర్గంలో విలువలేదనే ఎర్రబెల్లి దయాకర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి,పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డీలు సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో ఇక్కడ ప్రచారం చేయడం జరిగిందని విమర్శించారు.కడియం శ్రీహరిపై అక్కసుతో ఆయనను తిట్టడం కోసమేవాళ్ళు రాజయ్యను కూలిగా వాడుకొంటున్నారని ఆరోపించారు .రాజయ్య కడియం కుటుంబాన్ని ఎన్ని సార్లు విమర్శించిన నియోజకవర్గ ప్రజలు కడియం శ్రీహరికి, కడియం కావ్యకు పట్టం కట్టినా ఆయనకు బుద్ధిరావడం లేదనిఅన్నారు. విలువలతో కూడిన రాజకియాలు చేయాలనీ రాజయ్య గత పది సంవత్సరాలలో నియోజకవర్గాన్ని పట్టించుకోలేదనికేవలం కోలాటలకు, విందులు, వినోదా లకే పరిమితమయ్యాడని ఆరోపించారు. మున్సిపాలిటీ కేంద్రంలోని తన సొంత కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ సరిగా లేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి 16 వందల కోట్ల నిధులతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేస్తుంటేఅదేవిధంగా 50 కోట్లనిధులతో మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డుకు 2 కోట్ల అభివృద్ధి పనులుజరుగుతుంటే రాజాయ్య కళ్ళు లేని కబోదిలా మాట్లాడడం సిగ్గు చేటన్నారు.ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో నియోజకవర్గంలోని ప్రజలు 100 కు పైగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను, అదేవిధంగాముసిపల్ ఎన్నికల్లో 13 కౌన్సిలర్ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవడం జరిగిందని రాజయ్య ఇలాకాలో 10 సీట్లకు గాను 1 సీటు గెలుపొందడం హాస్యాస్పదమన్నారు.తస్మాత్ జాగ్రత్త రాజయ్య ఇంకొకసారి కడియం శ్రీహరిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే నిన్ను బట్టలూడదీసి కొట్టడం ఖాయమన్నారు.మున్సిపల్ ఛైర్మెన్ వినయ్ కుమార్ మాట్లాడుతూ రాజయ్య సిగ్గు శరం లేకుండా సొంత పార్టీ కార్యకర్తలకే పదవులు, పథకాలు అమ్ముకున్నాడని విమర్శించారు.ఒక దళితుడై ఉండి దళిత బందులో కమిషన్ తీసుకున్న నీచపు చరిత్ర రాజయ్యద ని మండిపడ్డారు. గాంధీ చౌరస్తా వద్ద కాదు ఎస్సీ కాలనిలో నిలబడి మాట్లాడుదాం ఎవరిని చెప్పుతో కొడతారో తేలిపోద్దన్నారు. లేని పదవులు సృష్టించి వాటిని అమ్ముకున్న నీకు పైసా తీసుకోకుండా పదవులిచ్చిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి నక్కకు నాకలోకానికి ఉన్నంత తేడా అని వ్యాఖ్యానించారు.రాజయ్య పిచ్చి కూతలు మానుకోవాలని కడియం శ్రీహరి సౌమ్యుడు కాబట్టి నీ ఆటలు సాగుతున్నాయని అయన ఒక్కసారి సిగ్నల్ ఇస్తే రాజయ్యను బట్టలూడదీసి తరిమికోడతా మని హెచ్చరించారు.ఈ సమావేశంలో మార్కెట్ ఛైర్పర్సన్ జూలు కుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్వర్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ నీల రాజమ్మగట్టయ్య, కౌన్సిలర్లుగుర్రంహరినాథ్, బొల్లు లక్ష్మి, సౌదరపల్లి సంపత్ రాజ్,బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు, చిల్ప్రూర్, రఘునాథపల్లిమండలాధ్యక్షులు గడ్డమీది సురేష్, కోళ్ళ రవి,తిరుమలనాథ వైస్ ఛైర్మన్ తాటికొండ యాదగిరి, డైరెక్టర్ గట్టు ప్రశాంత్, ఆలయ నాయకులు నీల గట్టయ్య,బూర్ల శంకర్, గట్టు రమేష్, కొలిపాక సతీష్,సింగపురం వెంకటయ్య, దయాకర్,ఇంద్ర సేనా రెడ్డి, గాదె సుధాకర్, గుర్రం రమేష్, పొన్న రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా శుభానంద ముక్తేశ్వర కళ్యాణం



కాళేశ్వరం మార్చి 2 మేజర్ న్యూస్ సూర్య:ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాలేశ్వరంలో శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం సోమవారం కన్నుల పండువగా జరిగింది. మహాశివరాత్రి పర్వదినం ముగిసిన 16 రోజుల తర్వాత నిర్వహించే ఈ తిరుకల్యాణ వేడుకకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ కళ్యాణ వేదికపై శుభానంద ముక్తేశ్వర స్వామి ఉత్సవమూర్తులకు ఉప ప్రధాన అర్చకులు వేద పండితులు అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య శాస్త్రోస్తకంగా కళ్యాణ తంతు నిర్వహించారు.అనంతరం మధ్యాహ్నం 1-00 గంటలకు భక్తులకు అన్న సమారాధన (అన్నదాన) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమలేశున్ని దర్శించిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి





తొర్రూర్ మార్చి 2 మేజర్ న్యూస్ (సూర్య): తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రత్యేక దర్శనం చేసుకున్నారు.స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందాలని, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు .నియోజ కవర్గంలో శాంతి, సమృద్ధి నెలకొని అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషా లతో, సిరి సంపదలతో ఆయురారోగ్యాలతో ముందుకు సాగాలని తిరుమ లేశుని వారు ప్రార్థించారు. దర్శనా నంతరం ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం అందజేయగా, ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు సమర్పించారు.

# నేటి నుండి నాగులమ్మ మహా జాతర



**ఆదివాసీ పూజారులు ,వడ్డెలతో**
**ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు**

**నాగులమ్మ ను తర తరాలుగా**
**ప్రకృతి దేవత గా ఆరాధిస్తున్న ఆదివాసీ పూజారులు**

**మార్చ్ 5 న నిండు జాతర,నాగులమ్మ-పగిడిద్ద రాజు ల**
**కళ్యాణం,అగ్నిగుండాలు**

**అలరించనున్న ఆదివాసీ దింసా,గుస్సాడి నృత్యాలు**
**కార్యక్రమాలను వెల్లడించిన బాడిశ రామకృష్ణ స్వామి**




ఏటూరునాగారం /మంగపేట. మార్చి 2 మేజర్ న్యూస్ సూర్య: మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధి లో గల లక్ష్మి నర్సా పూర్ గ్రామం లో శ్రీ నాగులమ్మ మహా జాతర ఐదు రోజుల పాటు గిరిజన ఆదివాసీ సాంప్రదాయ బద్ధం గా ఘనం గా నిర్వహించ నున్నారు .ప్రతి రెండేళ్ల కోసారి పాల్గుణ శుద్ధ పౌర్ణమి ఉన్న వారం లో జాతర నిర్వహించడం ఎన్నో ఏళ్లుగా ఆనవాయితీ గా వస్తుంది.పూజ కార్య క్రమ వివరాలను బాడిశ.రామకృష్ణ స్వామీజీ తెలియ జేసారు.మార్చ్ 03 న మండె మెలుగుట కార్యక్రమం తో జాతర ప్రారంభ మవుతుందని,మార్చ్ 4న బుధవారం శ్రీ నాగులమ్మ అమ్మవారిని గండో్రె గుట్ట వద్ద ఆదివాసీ పూజారులు ప్రత్యేక పూజలు చేస్తారు,అదేసమయంలో యెర్రెట్టల గుట్ట వద్ద సడాలమ్మకు పూజలు








చేసి నాగులమ్మ సడాలమ్మ అమ్మవార్లను రమణక్క పేట దగ్గర వున్న గోదావరి నది వద్ద పుణ్య స్నానాలు చేసి నాగులమ్మ ఆలయం వద్ద కు తీసుకు వొచ్చి ప్రతిష్టిస్తారు.మార్చి 5 న నిండు జాతర.అందులో భాగంగా సాయంత్రం 3 గంటలకు రాజుపేట సెంటర్ నందు పాలమాకు వొర్రె నుండి తీసుకువచ్చిన కంక వనం(వనదేవత) కు శ్రీ నాగులమ్మ అమ్మవారికి ఎదురుకోలు కార్య క్రమాన్ని నిర్వహిస్తారు.రాత్రి 12:05 నిమిషాలకు శ్రీ నాగులమ్మ అమ్మవారికి పగిడిద్ద రాజులకు కళ్యాణాన్ని యాశాస్త్రోక్తం గా గిరిజన ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తారు.జాతర లో ముఖ్య ఘట్టం అగ్నిగుండాల కార్యక్రమం.తెల్ల వారు జామున 3 గంటల సమయం లో నాగులమ్మ తల్లి ఉపాసకులు బాడిశ రామకృష్ణ స్వామి లోక కళ్యాణం కోసం అగ్ని గుండాలలో నడవడం జరుగుతుంది.మార్చి 6 న అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించుట జరుగుతుందని,మార్చి 7 న అమ్మవార్లు తిరిగి వనప్రవేశం చేయడం జాతర ముగుస్తుందని తెలిపారు.



## ఘనంగా శ్రీపాదరావు జయంతి

### చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




జనగామ జిల్లా సూర్యప్రతినిధి, మార్చి 2 ,మేజర్ న్యూస్ సూర్య: దివంగత శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భం గా సోమవారం కలెక్టరేట్ లో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.





## ఘనంగా శ్రీపాదరావు జయంతి

### చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, మార్చి 02మేజర్ న్యూస్): దివంగత శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు సోమవారం కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె అనిల్ కుమార్, ఆర్డీఓ, డీవైఎస్ఓ ఓలేటి జ్యోతి, జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు



హనుమకొండ, మార్చి 2, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు చిత్రపటానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ ఎన్. రవి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సత్యపాల్ రెడ్డి, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, జడ్పి సీఈవో శేషాద్రి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## ప్రజావాణి అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 222 అర్జీలు**



హనుమకొండ , మార్చి 2 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయా మండలాల తహసీల్దారులతో కలసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ ఎన్. రవి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని అర్జీలను అందజేస్తూ కలెక్టర్ అదనపు కలెక్టర్లకు విన్నవించారు. ప్రజలు అందించిన అర్జీలను కలెక్టర్ స్వీకరించి అక్కడే ఉన్న సంబంధిత అధికారులను వాటి పరిష్కారానికి చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన సమస్యలను జిల్లాలోని పలువురు తహసీల్దార్లను పరిష్కరించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో గృహ నిర్మాణ, రెవెన్యూ, పౌరసరఫరాలు, విద్యా, మున్సిపల్, జిల్లా పంచాయతీ, ఆర్ అండ్ బి, మెప్మా, తదితర శాఖలకు సంబంధించి ప్రజలు 222 అర్జీలను అందజేశారు. కార్యక్రమంలో హనుమకొండ , పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, జడ్పీ సీఈవో శేషాద్రి, డిఆర్డిఓ మేన శ్రీను , ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**మండల ప్రత్యేక అధికారులు వసతి గృహాలు విద్యాసంస్థలను తనిఖీలు చేయాలి**

**పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సిద్ధంగా కావాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్**





మహబూబాబాద్ సూర్య ప్రతినిధి,మార్చి02మేజర్ న్యూస్): హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో (స్థానిక సంస్థలు, రెవెన్యూ) అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.అనిల్ కుమార్, తో కలిసి కలెక్టర్ ప్రజావాణి నిర్వహించి ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే సత్వరమే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాలకు సిఫారసు చేసి సమస్య పరిష్కారం చేయుటకు కృషి చేయాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలు, విద్యా సంస్థలలో మండల ప్రత్యేక అధికారులు ప్రతి 15 రోజులు లేదా మాసంలో మూడు దఫాలుగా వారికి కేటాయించిన హాస్టల్లో తనిఖీ చేసి విద్యార్థులతో స్వయంగా మాట్లాడి అందుతున్న మౌలిక వసతులు విద్యా బోధనల గురించి వివరాలు అడిగి తెలుసుకొని తనకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అంతే కాకుండా ప్రతి విద్యా సంస్థలలో పిల్లలకు హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ సానిటేషన్ లపై ఎలాంటి జాప్యం లేకుండా సౌకర్యాలు కల్పించాలని ,షెడ్యూలు ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మానసిక ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని తెలిపారు.పదవ తరగతి పరీక్షలు వస్తున్న నేపథ్యంలో టైం టేబుల్ ప్రకారం ప్రత్యేక తరగతులు నిర్వహించి జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని,పరీక్షా కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు ఉండే విధంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో అమలవుతున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను తనిఖీ చేస్తూ అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దశల్లో ప్రత్యేక చొరవ తీసుకొని లబ్ధిదారులకు తక్షణ సేవలను అందించాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో ఈరోజు వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ఈ క్రింది విధంగా లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు.గార్ల మండలం బాలాజీ తండ పంచాయతీకి చెందిన భూక్య శాంతి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినదని సాంకేతిక కారణాలతో బిల్లు మంజూరు కావట్లేదని తన సమస్య పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.మరిపెడ మండలానికి చెందిన గోలి మృత్యుంజయ తన ఇంటికి సమబందించి పన్ను గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం చాలా ఎక్కువగా వచ్చిందని సమస్య పరిష్కరించి న్యాయం చేయాలని అన్నారు.మహబూబాబాద్ మండలం డి.ఎస్.ఆర్ జండాల తండ గ్రామానికి చెందిన గ్రామస్తులు తమ గ్రామ పరిధిలో 5 తండాలు ఉన్నాయని అట్టి తండాలకు మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు నిర్మాణం చేయాలని కోరారు. బయ్యారం మండల కేంద్రాన్ని నియోజక వర్గంగా మార్చుటకు సిఫారసు చేయాలని,నియోజకవర్గ సాధన కమిటీ సభ్యులు దరఖాస్తు చేశారు.ప్రజావాణి లో 107 దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారి క్రిష్ణవేణి, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిపిఓ హరిప్రసాద్, ఎక్సైజ్ ఎస్పి కిరణ్ కుమార్, ఉద్యాన శాఖ అధికారి మరియన్న, ఎస్సీ, బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు శ్రీనివాసరావు, శ్రీనివాస్,అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

హనుమకొండ, మార్చి 2 ,మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ భవనం లోని పలు ప్రభుత్వ కార్యాలయాలను సోమవారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రౌండ్ ఫ్లోర్ లోని కలెక్టరేట్ కార్యాలయ వివిధ విభాగాలు,మొదటి అంతస్తులోని ముఖ్య ప్రణాళిక శాఖ, భూసర్వే , కొలతల శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ, ఖజానా శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా పరిశ్రమల కేంద్రం, పౌర సరఫరాల శాఖ, ఈ-డిస్ట్రిక్ట్ విభాగం, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, పరిపాలన విభాగ తదితర కార్యాలయాలను సందర్శించి అక్కడి అధికారులు, సిబ్బంది హాజరు, విధుల నిర్వహణపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.కార్యాలయాలలో ప్రజలకు అందిస్తున్న సేవలు, పెండింగ్ ఫైళ్లు, సేవల అమలులో పారదర్శకత, సమయపాలన వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఇబ్బం దులు కలగకుండా సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. కార్యాలయాల్లో శుభ్రత, రికార్డుల నిర్వహణ, హాజరు నమోదు పట్ల క్రమశిక్షణ పాటించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ఎన్. రవి, పరిపాలన అధికారి గౌరీ శంకర్ , సంబంధిత శాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.










# ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపదరావు జయంతి వేడుకలు

మహాముత్తారం మార్చి 2 మేజర్ న్యూస్ సూర్య: సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దివంగత నేత స్వర్గీయ శ్రీ దుద్దిల్ల శ్రీపాద రావు గారి 89వ జయంతి సందర్భంగా మహా ముత్తారం మండల కేంద్రంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో, శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించి, అనంతరం కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ. శ్రీ పాద రావు గారు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, శాసనసభ గౌరవాన్ని కాపాడిన ఆదర్శ నాయకుడిగా గుర్తింపు పొందారు. మంథని నియోజక వర్గం నుంచి పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు అంకితభావంతో సేవలు అందించారు, అనంతరం శాసనసభ స్పీకర్గా బాధ్యతలు స్వీకరించి సభా పరిపాలనలో నిష్పక్ష పాత్ర ధోరణి ప్రదర్శించారని నాయకులు తమ ప్రసంగాల్లో ఆయన సరళ జీవన శైలి, నిబద్ధత, ప్రజల పట్ల ఉన్న అనురాగం, గురించి ప్రస్తావిస్తారు యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రజాసేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఆయన చేసిన కృషి, చిరస్మరణీయమని కొనియాడారు. దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఆయన ఆశలు సిద్ధాంతాలు స్పూర్తిగా నిలిచి సమాజానికి మార్గదర్శకంగా ఉండాలని పలువురు ఆకాంక్షించారుదేశం గర్వించేదగ్గ గొప్ప నాయకుడు మన ప్రాంత వాసి కావడం మనందరికీ గర్వకారణం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గంట్ల దేవేందర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కొండ గొర్ల బాపు, ఎక్స్ జెడ్పిటిసి లింగమళ్ల శారద దుర్గయ్య, కాలేశ్వర దేవస్థానం డైరెక్టర్ ముక్కెర రాజమల్లుగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్, గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గడ్డం రాజాబాబు, ప్రచార కమిటీ కార్యదర్శి చకినాల రాజు, మాజీ కో ఆప్షన్



నెంబర్ నజీర్ ఖాన్, మహా ముత్తారం యూత్ టౌన్ అధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, మహా ముత్తారం మాజీ ఉపసర్పంచ్ వేముల మధుకర్ గౌడ్, కనుకునూరు మాజీ ఎంపీటీసీ తోలం వెంకటేశ్వర్లు,మండల కాంగ్రెస్ కార్యదర్శి మోత్కూరు రవి, మండల ప్రధాన కార్యదర్శి,మల్లయ్య,మండల్ ఉపాధ్యక్షురాలు బౌతు రమ్య,మల్లయ్య, సర్పంచులు అట్టెం రమేష్, జాటోత్ రాజు నాయక్, సగులం అనసూయ నరసింహ, చీపురు రాజు మల్లయ్య, పులుసే సుమలత రాజు, సింగారం మాజీ సర్పంచ్ మొక్క నరసయ్య,మీనాజీ పేట మాజీ సర్పంచ్ ఓలపు శంకరయ్య,మహా ముత్తారం ఉపసర్పంచ్ రావేని పూజిత కృష్ణంరాజు, గ్రామ యూత్ అధ్యక్షుడు మాడం ప్రసాద్,వార్డు మెంబర్లు, నితిన్, రాజయ్య, లావణ్య సుమన్, తిరుమల ధర్మయ్య, రాజేందర్, పోలరం వార్డ్ మెంబర్లు, ఏనుగు మౌనిక రాజేందర్, వేల్పుల రాజేశ్వరి సంతోష్,పెగడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు రామగిరి రాజయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, మార్క బాబు, నూకల రవి, జాడిబాబు, కొండ రామచంద్రం, ముక్కర చంద్రయ్య, చిటూరి అశోక్, లింగ మళ్ళ మల్లేష్, లింగమల రాజు, శ్రీపతి శ్రీనివాస్, గంధం లచ్చయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు, కలవచర్ల రజాకర్,గాదె రవీందర్, జోడ విజేందర్, జాడి సతీష్, మంతెన వెంకటేష్, వావిల్లా రవి,మరియు మారుపాక రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

## సింగపురం ఇమ్మానియేల్ రాజ్

స్టేషన్ ఘనపూర్, మార్చి 02,మేజర్ న్యూస్ (సూర్య):మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సింగపురం ఇందిరా కుమారుడు యువనాయకుడు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ అన్నారు. స్టేషన్ ఘనపూర్ ఎస్సీ కాలనీకి చెందిన యువతి సింగపురం మౌనిక ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అదేవిధంగా స్టేషన్ ఘనపూర్ కు చెందిన చింత చిన్న బుచ్చయ్య ఇంటివల మరణించగా బాధిత కుటుంబ సభ్యులను ఇమ్మానియేల్ రాజ్ పరామర్శించారు.అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి,





పూర్తి భరోసా ఇచ్చారు. నమ్ముకున్న ప్రతి కార్యకర్త కుటుంబానికి కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే చిల్పూర్ మండలం కృష్ణజీగూడెం గ్రామానికి చెందిన మారపాక నర్సమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి, బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోమహిళ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనిక , జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సింగపురం నాగయ్య, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జీడి కోర్నెల్, జిల్లా కన్వీనర్ మర్రి దుర్గాప్రసాద్ ,నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ రడపాక రాజ్ కుమార్ ,చిల్పూర్ మండల బిసి సెల్ అధ్యక్షుడు కండ్లకోలు బాలరాజు, తాటికొండ సంపత్ కుమార్, డేవిడ్ బాబు, మారపాక దయాకర్, సింగపురం ప్రతిష్,సుమలత తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మాల జాతరలో మెడికల్ క్యాంపు ఏర్పాటు

గీసుగొండ మార్చి 02 మేజర్ న్యూస్ (సూర్య)నేటి నుండి జరగనున్న శ్రీ కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతరలో గీసుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ శౌర్య శరణ్య తెలిపారు.3వ తేదీ నుండి 7వ తేదీ వరకు 24 గంటలు మెడికల్ క్యాంపు కొనసాగుతుందని, గుట్ట కింది భాగంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశామని,లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. సుమారు 80 మంది వైద్య సిబ్బంది మెడికల్ క్యాంప్ లో పాల్గొంటారని ,క్యాంపులో అన్ని విధాలైన మందుల తో పాటు కుక్క,కోతి కాటు కు వ్యాక్సిన్,ఎమర్జెన్సీ సర్వీసులను కూడా నిర్వహించుటకు 108 ను అంబులెన్స్ ను ఏర్పాటు చేసినట్లు హెల్త్ సూపర్వైజర్ ఏ.కిరణ్ కుమార్ తెలిపారు.



# ప్రభలుతుందా...రగులుతుందా!

### పోటా పోటీగా ప్రభల ఏర్పాట్లు

### సై..అంటే సై..అంటున్న కొండా వర్సెస్ రేవూరి వర్గీయులు

### హోరెత్తనున్న కొమ్మాల జాతర



గీసుగొండ మార్చి 02 మేజర్ న్యూస్ (సూర్య)నేటి నుండి జరిగే కొమ్మాల జాతర ప్రభలతో రాజకీయ హోరు కనిపించనుంది.కొమ్మాల నరసింహ స్వామి జాతర అంటేనే రాజకీయ ప్రభల జోరు కనిపిస్తుంది.రాజకీయ ప్రభలతోనే జాతరలో సందడి కనిపిస్తుంది.ఈ ఏడాది రాజకీయ ప్రభలు భారీ స్థాయిలో ఏర్పాటు చేస్తున్నారు.ప్రత్యేకంగా మండలంలోని కొండా వర్గం నుండి అల్లం బాల కిషోర్ రెడ్డి సహకారంతో 55 ఫీట్ల ఎత్తులో భారీ అంచనాలతో హైడ్రాలిక్ సిస్టంతో ప్రత్యేకంగా ప్రభను ఏర్పాటు చేసినట్లు కొండా వర్గీయులు తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి కళాకారులను తీసుకువస్తున్నారని,మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ప్రభ బండి ప్రారంభోత్సవానికి వస్తున్నట్లు తెలిపారు.సుమారు రూ.40 లక్షల వరకు ప్రభబండి తరలింపుకు ఖర్చు చేస్తున్నట్లు సమాచారం.మండలంలోని కొండా వర్గానికి చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు వారు పేర్కొన్నారు.అలాగే పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వర్గం కూడా భారీ ఎత్తున ప్రభ బండిని ఏర్పాటు చేస్తున్నారు.మరో వైపు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ప్రభ బండిని సిద్ధం చేస్తున్నారు.పలు పార్టీల నాయకులు తమ తమ రాజకీయ పార్టీల జెండాలతో ప్రభలు ఏర్పాటు చేసి తమ ఆధిపత్యాన్ని చూపించడానికి వేదికగా కొమ్మాల జాతరను మార్చుకుంటున్నారు.ప్రతి ఏడాది కొమ్మాల నరసింహ స్వామి జాతర హోళీ పర్వదినాన ప్రభలను కట్టుకొని లక్ష్మి నరసింహ స్వామి దర్శనానికి రావడం ఆనవాయితీగా వస్తుంది.ప్రభల వెంట ఆయా పార్టీల నాయకులు,కార్యకర్తలు, కళాకారుల నృత్యాలు,కోలాటాలతో ప్రభలను తరలిస్తారు.40 నుంచి 60 అడుగుల ఎత్తులో విద్యుత్ దీపాలతో మెరుస్తూ నిలిచే ఈ ప్రభలు భక్తులకు కనువిందు చేస్తాయి.ఈ సారి ఎంతవరకు 'ప్రభ'లుతుందో రగులుతోందొ వేచి చూడాలి.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, మార్చి 2, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. సోమవారంజిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, వరంగల్ మరియు నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, డీఎంహెచ్ఓ సాంబశివరావు, హౌసింగ్ పీడీ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.స్వీకరించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించి, దరఖాస్తుదారుల సమక్షంలో సంబంధిత శాఖ అధికారులతో చర్చించారు. ప్రజలు సమర్పించిన వినతులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా సమయపాలనతో పని చేయాలని స్పష్టం చేశారు. మొత్తం 163 దరఖాస్తులు అందాయని తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 67, జీడబ్ల్యూఎంసీ కి సంబంధించినవి 38, మిగతా శాఖలకు చెందినవి 58 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు.రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చినందున వాటిని సంబంధిత తహసీల్దార్లకు ఎండార్స్ చేసి త్వరిత పరిష్కారం కల్పించాలని ఆదేశించారు. వృద్ధుల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను శిశు సంక్షేమ , వయోవృద్ధుల, సంక్షేమ శాఖ అధికారులకు పంపించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో పెండింగ్లో ఉన్న గ్రీవెన్స్ దరఖాస్తుల్లో ముఖ్యంగా రెవెన్యూ, జీడబ్ల్యూఎంసీ మరియు పోలీస్ శాఖలకు సంబంధించినవి అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ లేకుండా పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డీసీఓ నీరజ, డీబీసీడీఓ పుష్పలత, వివిధ శాఖల అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించాలి



## పాలిటెక్నిక్ విద్యార్థుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మేకల అక్షయ్ కుమార్

### పాలిటెక్ కళాశాల ఎదుట విద్యార్థుల నిరసన

పరకాల, మార్చి 2, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి సభ్యుల బృందం ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమర్పించిన సిఫార్సుల నివేదిక పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసేలా ఉందని తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థుల జెఏసి రాష్ట్ర ఛైర్మన్ మేకల అక్షయ్ కుమార్ అన్నారు. సోమవారం పరకాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎదుట విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మేకల అక్షయ్ కుమార్ మాట్లాడుతూ విద్యా కమిషన్ ప్రస్తుత విద్యార్థులతోగానీ, పూర్వ విద్యార్థులతోగానీ, పాలిటెక్నిక్ ఉద్యోగ సంఘాలతో గానీ, పాలిటెక్నిక్ విద్యార్థి సంఘాలతోగానీ ఎలాంటి చర్చలు జరుపకుండా, అభిప్రాయ సేకరణ చేయకుండా ఏకపక్షంగా నాలుగు గోడల మధ్య కూర్చుని రూపొందించిన నివేదికలో పేర్కొన్న ప్రకారం పాలిటెక్నిక్ విద్యార్థులు ఈసెట్ ఎంట్రెన్స్ ద్వారా బి.టెక్ లేటరల్ ఎంట్రీతో ద్వితీయ సంవత్సరం నుండి చదివే విధానాన్ని రద్దు చేసి ప్రథమ సంవత్సరం నుండి చదవాలని సిఫారసు చేయడం పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను పతనం చేస్తుందని తెలిపారు. ప్రపంచంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అధునాతన కోర్సులను ప్రవేశపెడుతూ నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యను డిప్లొమాలో అందించడానికి విశేష కృషిచేస్తున్న రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి బోర్డును రద్దుచేయాలని సిఫారసు చేయడం హాస్యాస్పదమని అన్నారు. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను పతనంచేసే ఇలాంటి సిఫారసులు చేసిన విద్యా కమిషన్ రాష్ట్రంలో విద్యాశాఖను పర్యవేక్షించడానికి ప్రత్యేక మంత్రిని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసులు చేయకపోవడం శోచనీయమన్నారు. విద్యాశాఖ కమిషన్ ఈ విధమైన ఏకపక్ష సిఫారసుల పట్ల ప్రశ్నించిన పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత తన్నీరు హరీష్ రావుపై కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి రాజకీయ పరమైన విమర్శలు చేయడం బాధ్యతారాహిత్యమని తక్షణమే తన వ్యాఖ్యలను ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జెఏసి నాయకులు దొడ్డిపల్లి కుమార్, విద్యార్థి నాయకులు పల్లేరు స్వయంవీర, అనిల్, భవాని, భాను ప్రకాష్, అక్షయ, మోహియుద్దీన్, విశ్రుత్, సాన్వి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన విద్యుత్ వ్యవస్థ రక్షణ కోసం

# లైటింగ్ అరెస్టర్లు ఏర్పాటు

### ఉరుములు మెరుపుల నుండి రక్షణ కోసం చర్యలు

### ములుగు సర్కిల్ సూపర్ ఎంటెండెంట్ ఇంజనీర్ ఆనందం



ములుగు, సూర్యప్రతినిధి మార్చి 2 (మేజర్ న్యూస్): ఉరుములు, మెరుపుల నుంచి విద్యుత్ వ్యవస్థ రక్షణకు లైట్నింగ్ అరెస్టర్లు ఏర్పాటు చేసినట్టు ములుగు సర్కిల్ సూపర్ అంటే ఇంజనీర్ ఆనందం తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో మెరుపు, పిడుగుల కారణంగా విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు సబ్స్టేషన్లకు నష్టం కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు ములుగు సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఆనందం వివరించారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను రక్షించేందుకు కీలక ప్రాంతాల్లో లైట్నింగ్ అరెస్టర్లు ఏర్పాటు చేయడం జరిగిందని , ఇప్పటి వరకు 36 లైట్నింగ్ అరెస్టర్లు పెట్టామని చెప్పారు. లైట్నింగ్ అరెస్టర్ అనేది మెరుపు పిడుగు వల్ల ఉత్పన్నమయ్యే అధిక వోల్టేజ్ను భూమిలోకి సురక్షితంగా మళ్లించే రక్షణ పరికరం అని వివరించారు . దీని ద్వారా ట్రాన్స్ఫార్మర్లు, స్విచ్గియర్ పరికరాలు, ఇతర విద్యుత్ యంత్రాంగం సురక్షితంగా ఉండి, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గుతాయని పేర్కొన్నారు. మెరుపు కారణంగా కలిగే బ్రేక్డౌన్లు తగ్గే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. వినియోగదారులు కూడా వర్షాకాలంలో ఇంటి విద్యుత్ పరికరాలకు సర్జ్ ప్రొటెక్టర్లు వినియోగించడం, మెరుపు సమయంలో అనవసరంగా విద్యుత్ పరికరాలను తాకకపోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సూపెరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు.

# శాస్త్రోక్తంగా కామ దహనం

### కనుల పండుగ కామ దహనం



మహబూబాబాద్ టౌన్, మార్చి 02, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ లో కనుల పండువగా కామదహనం, హోలీ సంబరాలు జరిగాయి. ,మార్వాడి సత్యం వీధుల్లో కామదహనాలు ఏర్పాటు చేశారు. మహిళలు కాముని చుట్టూ ప్రదక్షిణలు, ప్రత్యేక పూజలు చేసి శాస్త్రోక్తంగా కామదహనం నిర్వహించారు. అనంతరం చిన్నాపెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకుని హోలీ పండుగను షురూ చేశారు.

**రంగులు చల్లుకోవడంలో ఆంతర్యం...**

హిరణ్య కశపుడి చెల్లెలు అయినా హోలిక రాక్షసి చనిపోవడం వల్ల ఆమె బాధలనుంచి విముక్తి అయినందుకు సంతోషంగా రంగులు చల్లుకొని తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తు హోలిక మహోత్సవాన్ని ఆనాడు రఘు మహారాజు రాజ్యంలోని ప్రజలు జరుపుకున్నారు. ఆహోలిక మహో త్సవం నాటి నుంచి నేటివరకు కొనసాగిస్తు ప్రజలు ఒకరిపై మరోకరు రంగులు చల్లుకొని ఆనందోత్సవాల మధ్య హోలీ సంబురాలను జరుపుకుంటున్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోటీ పరీక్షల క్లాసులు ప్రారంభం



ఏటూరునాగారం. మార్చి 2.మేజర్ న్యూస్ సూర్య: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారం సామాజిక శాస్త్రాల ఆధ్వర్యంలో పీజీ ప్రవేశ పరీక్షలు మరియు పోటీ పరీక్షల సిద్ధత కోసం ప్రత్యేక కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. రేణుకా గారు అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ, పీజీ ప్రవేశ పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షలకు సమర్థవంతమైన ప్రిపరేషన్ ప్రతి విద్యార్థికి అవసరం, మరియు సకాలంలో లక్ష్యాన్ని నిర్ధారించి కష్టపడి చదివే విధానం విజయానికి కీలకమని సూచించారు.కార్యక్రమంలో కెరీర్ గైడెన్స్ సెల్ కకన్వీనర్,ఫిజిక్స్ విభాగధిపతి డి. నవీన్ పరీక్షలకు సిద్ధం కావడానికి సమయపరమైన స్టడీ ప్లాన్, ప్రాక్టీస్ మరియు జ్ఞాపకాశక్తి పద్ధతులు, ప్రిపరేషన్ స్ట్రాటజీస్ పై సూచనలు అందించారు.అలాగే ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్, హిస్టరీ విభాగధిపతి సిహెచ్ వెంకటయ్య,మాట్లాడుతూ విద్యార్థులకు సమయపరిపాలన, నిరంతర ప్రాక్టీస్, మరియు పోటీ పరీక్షలను ఎదుర్కోవడానికి కావలసిన ధైర్యం మరియు అంకితభావం గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. విద్యార్థులకు వ్యక్తిత్వాన్ని వికసింపచేయడంలో మరియు సామాజిక అవగాహన పెంపొందించడంలో ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించి, పరీక్షల్లో సక్సెస్ సాధించడానికి ప్రేరణ ఇచ్చారు. ఐ క్యు ఏసి కో–ఆర్డినేటర్ డా. పి. జ్యోతి మహిళా సాధికారతా సెల్ కో–ఆర్డినేటర్ కనీస్ ఫాతిమా, పొలిటికల్ సైన్స్ విభాగధిపతి కె. రమేష్, ఎకనామిక్స్ విభాగధిపతి భాస్కర్ తదితర అధ్యాపకులు విద్యార్థులను ప్రోత్సహించి, సవాళ్లను ఎదుర్కోవడంలో మోటివేషన్ ఇచ్చారు. క్లాసులు ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పి జి ప్రవేశ పరీక్షలు మరియు పోటీ పరీక్షలకు సమగ్రంగా సిద్ధం అవుతున్నట్లు, సమయానుకూల ప్రాక్టీస్ మరియు ప్రాక్టికల్ సూచనలతో విద్యార్థుల భవిష్యత్తు విజయానికి దోహదపడతుందని భావించారు.



# ఘనంగా దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన 5వ బెటాలియన్ కమాండెంట్ సుబ్రహ్మణ్యం

గోవిందరావుపేట, మార్చి 2 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని చల్వాయి గ్రామంలో గల 5వ బెటాలియన్ లో దుద్దిల్ల శ్రీధర్ బాబు జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. 5వ బెటాలియన్లో ప్రముఖ ప్రజానాయకుడు దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి వేడుకను కమాండర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో దుద్దిళ్ల శ్రీపాద రావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ప్రజాసేవలో చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన ఆదర్శాలు, విలువలు, ప్రజాసేవా స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని అధికారులు తమ ప్రసంగాలలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ దుద్దిళ్ల శ్రీపాద రావు ప్రజల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడని, ఆయన ఆశయాలను అందరూ తమ జీవితాల్లో ఆచరణలో



పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్కు చెందిన అదనపు కమాండెంట్ సీతారాం, అసిస్టెంట్ కమాండెంట్ అనిల్ కుమార్, ఆర్ ఐ లు స్వామి, శ్రీనివాసచారి, సాయిబాబు, వెంకటేశ్వర్లు, అధికారులు, జవాన్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొని శ్రీ దుడిల్ల శ్రీపాదరావుకి ఘన నివాళులు అర్పించారు.



## ఘనంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దివంగత నేత శ్రీపాదరావు జయంతి వేడుకలు

### కేకు కట్ చేసి, పండ్లు పంపణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



భూపాలపల్లి టౌన్, మార్చి 2, మేజర్ సూర్య : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్, మంథని ప్రాంత అభివృద్ధి ప్రదాత దివంగత నేత శ్రీ దుద్దిళ్ళ శ్రీపాదరావు 89వ జయంతిని పురస్కరించుకొని సోమవారం కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ అధ్వర్యంలో స్థానిక ఐ ఎన్ టీ యూ సి కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేకు కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కారు చీకటిలో క్రాంతి కిరణం, పేదల గుడిసెల్లో ఉదయించిన సూర్యుడు, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి దుద్దిళ్ళ శ్రీపాదరావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీసీసి సభ్యులు చల్లూరి మధు, మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, చల్లూరి సమ్మయ్య, కౌన్సిలర్లు బౌతు శోభ రాజేష్, అరుణ్ రావు, స్వామి, సహదేవ్, రాజునాయక్, శారద, రాజేశ్వరి పద్మారెడ్డి, పొనగంటి మేఘన శ్రీనివాస్, దుర్గం రాధ ఐలయ్య , అశోక్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ జిల్లా చైర్మన్ బౌతు రమేష్, కంచర్ల సదానందం, రజినీకాంత్, ఐ ఎన్ టీ యూ సి నాయకులు రాజేందర్, గురజాల రవి, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు పాల్గొన్నారు.

## గాదె ఇన్నారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ప్రొఫెసర్ కోదండరాం



జఫర్ గడ్, మార్చి 2 మేజర్ న్యూస్ సూర్య: మండలం సాగరం గ్రామంలో మా ఇల్లు ఆశ్రమం వ్యవస్థాపకులు మాజీ మావోయిస్టు నేత గాదె ఇన్నారెడ్డి తండ్రి గాదె సోలామాన్ రెడ్డి మరణించగా సోమవారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ప్రొఫెసర్ కోదండరా ఆయన పార్థివా దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గాదె ఇన్నారెడ్డి ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నెల రోజుల వ్యవధిలోనే తల్లిదండ్రులు ఇద్దరినీ కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. ఇలాంటి కష్ట సమయంలోనే మనోధైర్యాన్ని కోల్పోకూడదని ధైర్యం చెప్పారు. సొలొమాన్ రెడ్డి పవిత్ర ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట స్థానిక సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రాయింగ్ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిల హవా




మహదేవపూర్ మార్చి 2, మేజర్ న్యూస్ సూర్య: జనవరి నెలలో నిర్వహించిన టిసిసి (టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్) డ్రాయింగ్ పరీక్షల్లో మహాదే వపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి హవా కొనసాగించారు. ఈ పరీక్షల్లో 7 గురు విద్యార్థులు పాల్గొనగా 7గురు విద్యార్థులు ఉత్తీర్ణులై విజయం సాధించడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి విద్యార్థులను, శిక్షణ నిచ్చిన ఉపాధ్యాయుడు ఆంజనేయులు అభినందించారు. ఈ సర్టిఫికెట్ తో భవిష్యత్తులో వృత్తివిద్య ఉపాధ్యాయులుగా ఎంపిక కావచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, మడక మధు, సుధారాణి, సరితా దేవి, ఒలి పాషా, వసుదప్రియ, శ్రీనివాస్, వీరేశం, సమ్మయ్య, లీలారాణి, పూర్ణిమ రజిత, ప్రసూన, దీపిక, అజ్మత్ పాషా, అనూష తో పాటు పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

### సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్

### అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్యాడ్ ల పంపిణీ

గణపురం రూరల్ మార్చి 02 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. సోమవారం గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ అధ్యక్షతన పేర్ల పంపిణీ కార్యక్రమం చేపట్టగా ముఖ్యఅతిథిగా సర్పంచ్





కట్కూరి రాధిక శ్రీనివాస్ అప్పయ్య పల్లి సర్పంచ్ ఎలుక పెళ్లి రమేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పరీక్ష సామాగ్రిని అందజేశారు. గత ఐదు సంవత్సరాలుగా ప్యాడ్ లు అందిస్తున్నఅంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ను ఉపాధ్యాయ బృందం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తిక్క సంపత్ ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్ అంబేద్కర్ సంఘ వ్యవస్థాపక సభ్యులు కట్ల శంకరయ్య ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఆరు ముళ్ళ ఎల్లస్వామి దూడపాక దుర్గయ్య, దూడపాక శ్రీనివాస్ సిలువేరు ఉదయాకర్ ఉపాధ్యాయులు సరిత, రమేష్ రాంబాబు రమేష్ సంఘ నాయకులు కొంపెల్లి సాంబయ్య పెండేల తిరుపతి శివ లుపాల్గొన్నారు.

# ఉద్యమకారుడికి నివాళులర్పించిన నాగూర్ల

### బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ

గీసుగొండ మార్చ్02 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని శాయంపేట హవేలీ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు మాజీ ఉప సర్పంచ్ రాజబోయిన రాము మరణించారు.ఆయన పార్థివ దేహానికి పరకాల నియోజగ వర్గానికి చెందిన రాష్ట్ర రైతు రుణవిమోచన కమిటీ మాజీ ఛైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పూల మాల వేసి నివాళులు అర్పించి రాము కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు.రాము కుమారుడు,కుమార్తె ను అన్ని విధాలుగా



ఆదుకుంటానని నాగుర్ల వెంకన్న హామీ ఇచ్చారు.పరకాల నియోజగ వర్గంలోని ప్రతీ బిఆర్ఎస్ కార్యకర్తకు,ప్రతీ ఉద్యమ కారుడికి ఏ కష్టం వచ్చిన తప్పక అన్నీ వేళలో అందుబాటులో ఉండి వారి కష్ట సుఖాలలో పాలు పంచుకుం టానని ఎవ్వరు అధైర్య పడవద్దు అని నాగుర్ల భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో గీసుకొండ మాజీ జడ్పిటిసి పోలీస్ ధర్మారావు,మాజీ ఎంపీపీ ముంత కలావతి రాజయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు కొంగర రవి,ఉద్యమ కారులు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సందేల సునిల్,రూరల్ జిల్లా అధ్యక్షులు ఎనుమాముల మాజీ కమిటీ డైరెక్టర్లు గుర్రం రఘు,గోలి రాజయ్య, మాజీ పాక్స్ దొంగల రమేష్,మాజీ కార్పొరేటర్ ల్యాడెళ్ల బాలు,ఉద్యమ కారులు కొంగర స్వామి,పాషా,హజార్ మున్నా,తుప్పరి పరుశురాములు,మేడి పెళ్లి మోహన్,మాజీ సర్పంచ్ రాజబోయిన భిక్షపతి,మాజీ ఎంపీటీసీ దాడి రాజు,కూనమల్ల చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు వికసిత్ భారత్ ఉపన్యాస పోటీలు

### ఎల్.బి కళాశాల ప్రిన్సిపల్ - డా.అరుణ డి.ఎచ్ రావు

వరంగల్ మార్చ్ 02 మేజర్ న్యూస్ (సూర్య)వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్–2026 కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6న ములుగు రోడ్ లోని లాల్ బహదుర్ కళాశాల ఆధ్వ ర్యంలో యువతకు జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డిఎచ్ రావు తెలిపారు.'50 సంవత్సరాల కాలం లో అత్యవసర పరిస్థితి' భారత ప్రజాస్వామ్యాని కి పాఠాలు' అనే విషయం పై 3 నిమిషాల ఉపన్యాస పోటీలు జరుగుతాయని,ఈ పోటీల్లో యువత జాతీయ అంశాలపై చర్చల్లో పాల్గొని వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనకు తమ ఆలోచనలను పంచుకుంటారని అన్నారు.దరఖాస్తు చేసుకునే వారు18 నుంచి 25 ఏండ్లలోపు ఉన్న విద్యార్థులు అర్హులని తెలిపారు.ఆసక్తి ఉన్న యువత మై భారత్ పోర్టల్ లింక్ ద్వారా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు.అంతే కాకుండా ఈ పోటీలలో క్వాలీఫై అయిన మెరిట్ అభ్యర్థులు స్టేట్ లెవెల్ పోటీలలో,దానిలో క్వాలిఫై అయిన మెరిట్ అభ్యర్థులు నేషనల్ పార్లమెంట్ పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎన్.ఎస కోఆర్డినేటర్,కె.యూ



ప్రో.ఈసం నారాయణ. ఎన్.ఎస్.ఎస ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఏ. రాఘవేందర్ రెడ్డి,హింగే రాజేశ్వర్ రావు ఉమ్మగొని శ్రీనివాస్ పాల్గొన్నారు.ఇతర వివరాలకు 9866357856, 9989223161 ,9177808909 సెల్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.



## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ

గణపురం రూరల్ మార్చ్0 2 మేజర్ న్యూస్ సూర్య :ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వ రాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు ములుగు జిల్లా కేంద్రంలో ఏఎస్ఐ గా పనిచేస్తున్న బండారి శంకరయ్య, తిరుపతమ్మ దంపతులు దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మొదట స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకు లు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కోటగుళ్ళు గోశాల గోమాతలకు దానా బస్తాలు అందజేసిన శంకరయ్య తిరుపతమ్మ దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి సంఘటన్ సృజన్ అభియాన్ శిక్షణా సర్టిఫికేట్ అందజేత




హనుమకొండ, మార్చి 2, మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే లక్ష్యంతో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వికారాబాద్లో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల పది రోజుల శిక్షణా శిబిరం ముగిసింది. ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ సోమవారం నాడు 'సంఘటన్ సృజన్ అభియాన్' సర్టిఫికేట్లు అందజేశారు. కార్యక్రమంలో సంస్థాగత బలోపేతం బూత్ స్థాయి నుండి పార్టీని పటిష్టం చేయడం, నాయకత్వ సామర్థ్యాలను పెంచుకోవడంపై శిక్షణ సాగింది. ప్రజా సమస్యలపై పోరాడేందుకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జిల్లా అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. ఏఐసీసీ, టీపీసీసీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, హనుమకొండ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తానని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారు ఈ సందర్భంగా పేర్కొన్నారు కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శులు, సంఘటన్ సృజన్ ప్రోగ్రాం చైర్మన్ సచిన్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా వంశీ చందర్ రెడ్డి, టీపీసీసీ ముఖ్య నాయకులు మరియు ఇతర జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

# తాగు నీరందించండి మహా ప్రభో..

## - పైపు పగిలి ఏడాదైంది
## - సమీపిస్తున్న ఎండా కాలం
## - పట్టని అధికారులు-ప్రజా ప్రతినిధులు
## - ఇబ్బందుల్లో రెండు గ్రామాల ప్రజలు

గార్ల, 02 మార్చి సూర్య (మేజర్ న్యూస్) మండల కేంద్రానికి చెందిన రెండు గ్రామాలు 1. పొన్నగంటిగండి, 2. జీవంజిపల్లి ప్రజలు తాగునీటి సరఫరా నిలిచి పోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే శాఖ అధికారులు మూడో రైల్వే నైన్ నిర్మాణ పనులు చేపట్టడంతో పైపు పగిలి పోయి ఏడాదైంది. ఈ క్రమంలో పాకాల ఏటి నుంచి ఆ ప్రాంత ప్రజలకు తాగు నీరు సరఫరా నిలిచిపోయింది. ఎండా కాలం సమీపిస్తుందని ఆ ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్న దుస్తుతి నెలకొంది. ఒక్కొక్క సారి "మిషన్ భగీరథ" పైపు పగిలిపోవడంతో.. తాగు నీటి సరఫరాకు బ్రేక్ పడుతుంది. అట్టి సమయాల్లో అక్కడి ప్రజల అవస్థలు వర్ణానాతితం. పూర్తి ఏజెన్సీ అయినా..ప్రభుత్వ అధికారులు మండలంలో నివాసలు ఉండకపోవడం..వివిధ జిల్లాల నుంచి, ప్రాంతాల నుంచి (ట్రైన్స్, బస్సులు తదితర వాహనాలతో ఆఫ్ అండ్ డౌన్) రాకపోకాలు చేస్తూ.. నామ మాత్రంగా విధులకు హాజరువ్వుతూ..ఆధానంగా ఏజెన్సీ అలవెన్సులు పొందుతున్నది సర్వత్రా తెలిసిందే. అయినా..తాగు నీటి సమస్య పట్టించుకోక పోవడం లేదని, ప్రజలు వాపోతున్న దుస్థితి ఇక్కడ నెలకొంది. దాపూరిస్తున్న ఎండా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా సమీపంలోని పాకాల ఏటి నుంచి తాగు నీరు అందించాలని ఆ ప్రాంతాల ప్రజలు వేడుకుంటున్నారు.




పగిలిన పైపు కు మరామ్మత్తు చేయించి తాగు నీరు అందించాలి. ఎండాకాలం వచ్చేసింది. ఎండలు ఇప్పటికే దంచి కొడుతున్నాయి. పాకాల ఏటి నుంచి వచ్చే నీటిని అందించి మా గ్రామ ప్రజలను ఆడుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.
**గడ్డ బాబురావు విశ్రాంత సీ ఐ-పొన్నగంటి గండి, గార్ల.**



అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడాలి. ఏడాది కావొస్తుంది, తాగు నీరు సరఫరా చేసే పెద్ద పైపు పగిలింది. ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడం లేదు. నాలుగు నెలల కిందట గార్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ భానోత్ పార్వతి హతీరామ్ నాయక్, కార్యదర్శి రమేష్ తో పాటు సిబ్బంది పగిలిన పైపు ని పరిశీలుంచారు. మరామ్మత్తు పని వదిలేశారు. వేసవి రానే వచ్చింది, తాగు నీటి సమస్య ఏర్పడనుంది. యుద్ధ ప్రాతిపదికన పనులు చేసి, తాగు నీరు అందించాలని కోరుకుంటున్నాము
**గిన్నారపు సీతారాములు మాదిగ, జీవంజిపల్లి గ్రామ పెద్ద-గార్ల.**

# వార్డుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా

## - వార్డు కౌన్సిలర్ తో వార్డులు పర్యటించిన చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్

నర్సంపేట మార్చి 02,సూర్య మేజర్ న్యూస్ : నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 17వ వార్డు మరియు 9వ వార్డుల్లో నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు 17వ వార్డు స్థానిక కౌన్సిలర్ సలావుద్దీన్ అయూబ్ ఖాన్ తో కలిసి నేడు పర్యటించిన నర్సంపేట మున్సిపాలిటి చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా అనంతరం చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ నేడు ఉదయం 17వ వార్డు తోపాటు 9వ వార్డులో అధికారులతో కలిసి పర్యటించడం జరిగిందన్నారు, వార్డుల్లో పర్యటిస్తున్నప్పుడు తమ దృష్టికి ప్రతి సమస్యను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో వార్డులను సమగ్ర అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు, అదే విధంగా 17వ వార్డులో స్థానిక కౌన్సిలరు అయూబ్ ఖాన్ గారితో వారి వార్డులో పర్యటిస్తున్నప్పుడు వారు మా దృష్టికి తీసుకువచ్చి ప్రతి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు, 17వ వార్డు మరియు 9వ వార్డుల్లో అవసరమైన సీసీ రోడ్డు, సైడు కాలువల నిర్మాణ పనులు చేపట్టి, నీటి సమస్య, పారిశుద్ధ పనులపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి వార్డులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నాడం జరిగింది, అర్హులందరికీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందించే పథకాలు అందిస్తామన్నారు, ఈ సందర్భంగా అధికారులకు మరియు సిబ్బందికి వార్డుల్లో ఎక్కడ సమస్య ఉన్న వెంటనే స్పందించి తమ దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి





కృషి చేయాలని వారికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు కాట శ్రీనివాస్, జూలూరి కావ్య, వాటర్ సప్లై కొల్లూరి రంజిత్, వార్డు జవాన్ మాదాసి భరత్, మాజీ కౌన్సిలరు మేర్గు సాంబయ్య, మాజీ ఎంపీటీసీ పేరం బాబు రావు, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మసూద్ భాయ్, 9వ వార్డు అధ్యక్షులు గిరగాని రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల వీరస్వామి, మేరుగు కిరణ్, ఆకుల శ్రీను, దండు నవీన్, బండారు శివ, నామాసు వెంకటేశ్వర్లు, సల్మాన్, సాయి, ఋన్సిపల్ సిబ్బంది ప్రజలు, పాల్గొన్నారు.

# ఒక్క మెసేజ్ తో స్పందించిన మిత్రులు..

## - మృతుడు ఈశ్వర్ కుటుంబానికి అండగా నిలిచిన క్లాస్మేట్స్
## - రూ. 25 వేల ఆర్థిక సహాయం అందజేత..



కేసముద్రం,మార్చి 2, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపురం కు చెందిన ఈశ్వర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. 1985-86 ఎస్ఎస్సీ బ్యాచ్‌కు చెందిన తమ క్లాస్మేట్ ఈశ్వర్ అకాల మృతి చెందడంతో ఆయన కుటుంబం దీన పరిస్థితిలో ఉన్నదని, మిత్రులు స్పందించి వీలైనంత ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని ఒక్క మెసేజ్ చేయగా మృతుడు ఈశ్వర్ క్లాస్మేట్స్ దయార్థ్ర హృదయంతో స్పందించి తమ స్నేహితుడు ఈశ్వర్ కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చి అండగా నిలిచారు. ఈ క్రమంలో ఈశ్వర్ క్లాస్మేట్స్ ముదిరెడ్డి అశోక్ రెడ్డి, ఒంటే ల ప్రభాకర్ రెడ్డి, బీరం జనార్దన్ రెడ్డి, సామల నర్సయ్య, ఆర్. తిరుమలయ్య,కర్పూరపు మురళి, వేముల రామ్మూర్తి, నల్లమాస రవి, వంగాల కిషన్ రెడ్డి,ఓలం విద్యాసాగర్, వల్లపు శ్రీనివాస్, పొదిల తిరుపతిరెడ్డి, కాటం నరసింహారెడ్డి, పిల్లి సారంగపాణి, బీరం సురేందర్ రెడ్డి, బండారి శివశంకర్, లెంకలపల్లి శంకర్ తదితరులు తమవంతుగా రూ. 25811లను సోమవారం ఈశ్వర్ భార్యకు అందజేసి, తమ మిత్రుని కుటుంబానికి అండగా మేమున్నాము అధైర్య పడవద్దు అని భరోసనిచ్చారు.కాగా అకాల మృతి చెందిన తమ స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచి, ఆయన కుటుంబానికి రూ. 25811 ఆర్థిక సహాయం అందజేసిన 1985-86 ఎస్-ఎస్సీ బ్యాచ్ ఈశ్వర్ క్లాస్మేట్స్ ను ప్రజలు అభినందిస్తున్నారు.

# తాళ్లపూస పల్లి బొడ్రాయి సమీపంలో ఏర్పడ్డ పెద్ద గుంత

## - పొంచి ఉన్న ప్రమాదం పట్టించుకోని అధికారులు



కేసముద్రం,మార్చి 2, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం నుండి మహబూబాబాద్ వైపు వెళ్లే రహదారిలో తాళ్లపూస పల్లి గ్రామంలోని బొడ్రాయి మూల తిరుగుడు వద్ద రోడ్డు పెద్ద గుంత ఏర్పడ డంతో ప్రమాదకరంగా మారింది. దీనికి తోడు క్వారీ లారీలు భారీ గ్రానైట్ రాళ్ల లోడుతో వెళ్ళుచుండ డం వల్ల అక్కడ రోడ్డు మరింతగా దెబ్బ తిన్నది. రాత్రి వేళల్లో అదే మూల మలుపు వద్ద ఉన్న నరేటీ సత్తయ్య ఇంటి మీదకు భారీ వాహనాలు దూసుకు వెళ్లే అవకాశం ఉన్నందున ఈ సమయంలో ఏమి జరుగుతుందోనని ఆ కుటుంబ సభ్యులు భయాందోళన చెందుతూ అరిచేతుల్లో ప్రాణాలు పెట్టుకుని బిక్కుబిక్కు మంటూ జీవనం గడుపుతున్నారు. అంతేకాకుండా అదే స్థలంలో గతంలో ప్రమాదాలు జరిగిన సందర్భాలు సైతం ఉన్నాయి. విషయాన్ని గ్రామ పెద్దలు,గ్రామస్తులు ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్ప టికీ పట్టించుకో వడంలేదని ఆరోపించారు. వెంటనే ఈ సమస్యపై దృష్టి సారించి తగిన చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ సభ్యులు రావుల రవిచందర్ రెడ్డి,నరేటి సత్తయ్య తో పాటు గ్రామస్తులు ఆర్ అండ్ బి,సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడుగా దామోదర్ రెడ్డి

**- ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా**

**- సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి**



దంతాలపల్లి,మార్చి 2 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడిగా రామానుజపురం గ్రామ సర్పంచ్ అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి ఏకగ్రీవంగా సోమవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విప్ డోర్నకల్,నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని, సర్పంచుల అందరి సహకారంతో,ఐక్యమత్యంతో ఉండి అభివృద్ధి పథకాలు మండలానికి ఎక్కువ రావడానికి కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకంతో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా నా ఎన్నికకు సహకరించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్, మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు బట్టు నాయక్, మండల, జిల్లా స్థాయి నాయకులకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు బొడ్డుపల్లి వెంకన్న, గుగులోతు పోట్యా నాయక్ ,గుగులోత్ మంగీ లాల్, గూగులోతు చంద్రావతి,దైద సుమలత, ఆవుల శ్రావణి, గుమ్మడవెల్లి రవి,బేతమల్ల జయ రాజు, జెట్టి మహేశ్వరి,కొత్త యాకయ్య,నల్ల ఆంజనేయులు, రేణుక, ప్రణవి పాల్గొన్నారు.

# మహబూబాబాద్‌లో గీతాంజలి

# విద్యాసంస్థల ప్రత్యేక అవగాహన సదస్సు

**- స్టడీ స్కిల్స్‌తో లక్ష్యసాధన సాధ్యం: సుధీర్ సంద్ర**




మహబూబాబాద్, మార్చి 02, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్‌లోని గీతాంజలి విద్యాసంస్థలు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వ్యక్తిత్వ వికాస సదస్సు ఘనంగా జరిగింది. ప్రముఖ వ్యక్తిత్వ వికాస శిక్షకుడు, సైకాలజిస్ట్, పేరెంటింగ్ మెంటర్ సుధీర్ సంద్ర ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, తల్లిదండ్రులకు మార్గనిర్దేశం చేశారు. మొదటి సెషన్‌లో విద్యార్థులను ఉద్దేశించి విద్య యొక్క ప్రాముఖ్యత, స్టడీ స్కిల్స్, విలువలతో జీవించే విధానం వంటి అంశాలపై ఆయన ప్రసంగించారు. లక్ష్యసాధనలో క్రమశిక్షణ, సమయపాలన కీలకమని తెలిపారు.అనంతరం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో పిల్లలు సెల్‌ఫోన్‌కు ఎలా, ఎందుకు అలవాటు పడతారు, దాని వల్ల కలిగే దుష్పరిణామాలు ఏమిటి, ఇంటి వద్ద పిల్లలను ఎలా గైడ్ చేయాలనే విషయాలపై సుమారు 900 మంది తల్లిదండ్రులను ఉద్దేశించి వివరించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ...విద్యార్థులను అద్భుతమైన పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమానికి విశేష స్పందన లభించగా, ఇంత మంచి సదస్సు నిర్వహించిన యాజమాన్యానికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ రామకృష్ణ, చైర్మన్ డా. వేములపల్లి సుబ్బారావు, డైరెక్టర్లు కిరణ్, దేవేందర్, రాహుల్ వర్మ, ప్రిన్సిపాల్స్ ప్రవీణ్, రాజేష్, ప్రియాంక సర్కార్, మాయ, యోగాచార్యులు సదానంద బాపూజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ వివేకవర్ధని హైస్కూల్లో ముందస్తు హోలీ వేడుకలు..



కేసముద్రం,మార్చి 2, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధని హైస్కూల్లో సోమవారం హోలీ పండుగ ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరస్పరం రంగులు పూసుకుంటూ హర్షోత్సాహాలతో పాల్గొన్నారు.పాఠశాల ప్రాంగణం రంగుల సందడితో కళకళలాడింది.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ..హోలీ పండుగ ప్రత్యేకతను వివరించారు. ప్రేమ, ఐక్యత, సోదరభావానికి ప్రతీక అయిన హోలీని సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. అలాగే రసాయనిక రంగులను వాడటం వల్ల ఆరోగ్యానికి, పర్యావర ణానికి హాని కలగవచ్చని పేర్కొంటూ, ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగించాలని విద్యార్థులకు సూచించా రు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# పీజీ తండాకు సహాయసహకారాలు అందిస్తున్న ఎర్రబెల్లి

**- ఎర్రబెల్లి దిలీప్ రావు సన్మానించిన తండవాసులు**



నెల్లికుదురు మార్చి 2 మేజర్ న్యూస్(సూర్య) తమ తండాకు సహాయ సహకారాలు అందిస్తూ అభివృద్ధిలో ముందు ఉంచుతున్నఎర్రబెల్లి దిలీప్ రావు ఎల్లప్పుడు కృతజ్ఞతగా ఉంటామని తండావాసులన్నారు.సోమవారం మండలంలోని మేచ రాజుపల్లి గ్రామంలోని తండాకు చెందిన రోడ్డు విషయంలో గత ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్డును దిలీప్ రావు ముందుండి తారురోడ్డు వేయించడం, తండాకు చెందిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో తనవంతుగా ఆర్థికసాయం చేశారు.తండాకు ముందుండి సహాయ సహకారాలు అందిస్తున్న దిలీప్ రావుని తండావాసులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గుగులోతు స్రవంతి భాస్కర్ నాయక్, గుగులోతు మోహన్ నాయక్,జక్కుల యాకన్న,రేవంత్ కుమార్, చక్రు,దేగల కుమార్ స్వామి,శ్రీను,శంకర్, గణేష్, రాందన్, కిమ్యా,భరత్ తండావాసులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి రంజాన్ ప్రతీక





గార్ల, 02 మార్చి సూర్య (మేజర్ న్యూస్) మానవ సమాజంలో హింధు-ముస్లిం బాయి బాయి, మత సామరస్యానికి రంజాన్ పండగ ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సొసైటీ మాజీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ అన్నారు. ముస్లింలకు అత్యంత ఇష్టమైన రంజాన్ పర్వ దినాన్ని పురస్కరించుకొని ఆదివారం రాత్రి స్థానిక మసీద్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. తొలుత హిందువులు-ముస్లింలు ఒకరిని ఒకరు అలింగనం చేసుకున్నారు. మసీద్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన విందులో పాల్గొని భోజనాలు చేశారు. ఈ ఇఫ్తార్ విందులో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నేటి యువతరానికి నిరాడంబరమైన ఆయన జీవనశైలి ఆదర్శనీయం

**- తహసిల్దార్ చందా నరేష్**

**- ఘనంగా దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలు**



నెల్లికుదురు మార్చి2 మేజర్ న్యూస్(సూర్య) ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ నిరాడంబరమైన జీవనశైలి కనబరుస్తూ నేటి యువతరానికి ఆదర్శనీయంగా నిలిచిన గొప్ప వ్యక్తి దుద్దిళ్ళ శ్రీపాదరావు అని అన్నారు.మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, తహశీల్దార్ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తహశీల్దార్ గారు మాట్లాడుతూఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్‌గా శ్రీపాదరావు తనదైన ముద్ర వేశారు. సభా మర్యాదలను కాపాడటంలో, ప్రజాస్వామ్య విలువలను గౌరవించడంలో ఆయన ఒక రోల్ మోడల్అని అన్నారు.ఆయన క్రమశిక్షణ, నిబద్ధత నిరాడంబరమైన జీవనశైలి నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించిన చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మిరామానంద్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా



నర్సంపేట మార్చి 02, సూర్య మేజర్ న్యూస్ : నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకపేట రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించిన నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం లక్ష్మీరామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మాదాసి రవి, శ్రీరామోజు రోజా రాణి, పొన్నాల మనిషా ప్రకాష్, ఏఈ నీలం విజయ్ భాస్కర్, లైన్ ఇన్స్పెక్టర్ మేడి రాధిక, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, లైన్ మెన్ బేరి రాజు, అసిస్టెంట్ లైన్ మెన్ కోట రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సయ్య,రాహుల్, శేఖర్,అఖిల్, గణేష్, శివమణి, పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

- పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం
- సర్పంచ్ కారుపోతుల సాయిదుర్గ - అనిల్



దంతాలపల్లి, మార్చి 2 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం చేపట్టిన అక్షరాభ్యాసం కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కారుపోతుల సాయిదుర్గ - అనిల్ పాల్గొని వారి చేతుల మీదుగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు, చిన్నారులు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా పౌష్టికాహారం తోడ్పడుతుందని అన్నారు. సీజన్లో దొరికే పండ్లను తప్పనిసరిగా ఆహారంలో తీసుకోవాలని తద్వారా పుట్టే పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా జన్మిస్తారని అన్నారు. ప్రతి ఒక్కరూ అంగన్వాడీ కేంద్రాల్లో అందజేస్తున్న పౌష్టికాహారం స్వీకరించాలని కోరారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పలయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ స్థానాన్ని మాదిగలకు కేటాయించాలి

- ఎమ్మార్పీఎస్ డిమాండ్





లింగాలఘణపూర్ మార్చ్ 2 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయంగా తీవ్ర అన్యాయం చేస్తోందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ మండిపడ్డారు. జనగామలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రస్తుతం భర్తీ కాబోతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో ఒకటి కచ్చితంగా మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలి.లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క టికెట్ ఇవ్వలేదు, 5 ఎమ్మెల్సీ స్థానాల్లోనూ అవకాశం కల్పించకుండా కాంగ్రెస్ మాదిగలను విస్మరించింది.మాదిగలకు అన్యాయం జరగకుండా అధిష్టానాన్ని ఒప్పించి రాజ్యసభ సీటు ఇప్పించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే.ఇప్పటికే రెడ్డి సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం ఉన్నా, మళ్ళీ వారికే సీట్లు ఇవ్వడం సామాజిక న్యాయం అనిపించుకోదు. మాదిగలకు న్యాయం జరగకపోతే మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతాం.ఈ కార్యక్రమానికి ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు చుంచు రాజు మాదిగ, విహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్, సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఇనుముల అనిల్ మాదిగ, ఎమ్మెస్పి జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పైసా రాజశేఖర్ మాదిగ, ఎమ్మెస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్ మాదిగ, ఎమ్మెస్పి జిల్లా సీనియర్ నాయకులు నిర్మాల భాస్కర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బోట్ల మహేష్ మాదిగ, విహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిర్రు నగేష్, మహాజన గళం వ్యవస్థాపకులు సురేష్ మహాజన, విహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం సోమరాజు, ఎమ్మార్పీఎస్ వివిధ మండలాల బాధ్యులు కంతి రాము మాదిగ, గుర్రం నవీన్ మాదిగ, నల్ల ఉపేందర్ మాదిగ, నల్ల మైసయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి దగ్గరే చెత్త నిర్వహణ ప్రతీ ఒక్కరి బాధ్యత

- ఆర్.కర్ణాకర్ జిల్లా స్వచ్ఛభారత్ మిషన్ కో ఆర్డినేటర్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి మార్చి 02 మేజర్ న్యూస్: జనగామ మండలం శామీర్ పేట గ్రామపంచాయతీ పరిధిలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో ఏ. బి. వి డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకి ఘణ వ్యర్థాల నిర్వహణ పై క్షేత్రస్థాయిలో అవగాహన - శిక్షణ కార్యక్రమం ని జిల్లా స్వచ్ఛభారత్ మిషన్ ( గ్రామీణ) మరియు నేషనల్ గ్రీన్ కాప్స్ వారు సంయుక్తంగా నిర్వహించిన సందర్భం లో శిక్షకులు - జిల్లా సమన్వయకర్త ఆర్. కర్ణాకర్ శిక్షణ ఇస్తూ ఈ విధంగా తెలిపారు.ప్రజలు ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం లో పాలుపంచుకుని భవిష్యత్ తరాలకి సుస్థిర ఆరోగ్యం ని అందించాలంటే ప్రతీ ఒక్కరు వారి-వారి అవసరాలు తీర్చుకునే క్రమంలో, జీవించే క్రమంలో ఉత్పత్తి కాబడుతున్న తడి-పొడి-హానికర చెత్తలని ఇంటివద్దే వేరువేరుగా నిర్వహించాలని, గ్రామాల్లో పట్టణాల్లో పారిశుద్ధ్య సిబ్బందికి ఇంటి వద్దనే వేరుచేసిన చెత్తని అందించాలని ఇది ప్రతీ ఒక్కరి నైతిక బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమానికి శామీర్ పేట గ్రామ సర్పంచ్ వనితా-మహేందర్ అధ్యక్షత చెపట్టగా, డిగ్రీ కళాశాల ఎకో-క్లబ్ కో ఆర్డినేటర్ లక్ష్మీ అనురాధ, నేషనల్ గ్రీన్ కాప్స్ ప్రతినిధి సూర్య కిరణ్, పంచాయితీ కార్యదర్శి తాంద్ర స్వప్న , మాజీ ఎంపిటిసి మహేందర్ , 60 మంది విద్యార్థులు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# సిపిఐ నూతన కౌన్సిలర్లకు ఘన సన్మానం




నెల్లికుదురు మార్చి2మేజర్ న్యూస్(సూర్య) సిపిఐ నూతన కౌన్సిలర్లకుమండల సిపిఐ కార్యవర్గం తరఫునసోమవారం మహబూబాబాద్ సిపిఐ వీరభవన్ ఆఫీసులో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి ఆధ్వర్యంలో మహబూబాబాద్ సిపిఐ కౌన్సిలర్లుగా గెలిచిన బి అజయ్ సారధి,రేషన్ పల్లి నవీన్, నర్రా శ్రావణ్ సంధ్య లకుశాలువాలు కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి బైసాస్వామి, తోటి వెంకటరెడ్డి, చిర్రా వెంకటేశ్వర్ల గౌడ్, వరిపెల్లి వెంకన్న, దస్తగిరి పాల్గొన్నారు.

# ఆ కుటుంబానికి మేమున్నామనే భరోసా ఇవ్వడమే మా లక్ష్యం

- మిత్రురాలి కుటుంబానికి అండగా నిలిచిన( 2003-04 ఎస్ఎస్‌సి) బ్యాచ్



కొత్తగూడ మార్చి 02 (మేజర్ న్యూస్ (సూర్య) : ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని ఎంచగూడ గ్రామానికి చెందిన గుజ్జ కమలాకర్ చనిపోయిన విషయం తెలుసుకున్న (ఎస్ ఎస్ సి) 2003-04 బ్యాచ్ వారి కుటుంబానికి అనిత (కమలాకర్ భార్య) స్నేహితులు అండగా నిలిచి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఆ కుటుంబానికి కమలాకర్ అకాల మరణంతో పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆయన భార్య అనిత కుటుంబ సభ్యులను (ఎస్ ఎస్ సి) బ్యాచ్ మిత్రులు పరామర్శించి, వారిని ఓదార్చి, గుండె ధైర్యాన్ని నింపే ప్రయత్నం చేశారు.?కేవలం పరామర్శకే పరిమితం కాకుండా, కమలాకర్ కూతురి భవిష్యత్తు కోసం మిత్రులందరూ కలిసి సేకరించిన ముప్పై ఆరు వేల ఐదు వందల రూపాయలు నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రియాంక, గీతా, కృష్ణ వేణి, జ్యోతి, ఆలూరి యాకన్న, రమేష్, నరేష్, రాజేందర్‌లు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీని సందర్శించిన విద్యార్థులు

- ప్రదానోపాధ్యాయుడు వేణుమాధవ్ రెడ్డి







దంతాలపల్లి, మార్చి 2 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని పీఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు వృత్తి విద్యా కోర్సుల్లోని హెల్త్ కేర్ ఇండస్ట్రియల్ టూర్లో భాగంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీని సందర్శించారు. మెడికల్ కళాశాలలో మానవుల శరీర అవయవాలతో పాటు మానవుని శరీరంలో మెదడు, గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు ఏ విధంగా పనిచేస్తాయో విద్యార్థులకు కళాశాల ప్రొఫెసర్లు,డాక్టర్లు వివరించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణు మాధవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, యాకన్న, కవిత, మంజుల, గణిత, ఒకేషనల్ టీచర్లు రామకృష్ణ, బండి సమత, ఉదయశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆహ్లాదకరంగా ముగిసిన శ్రీ చైతన్య వార్షిక క్రీడా మహోత్సవం






బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,మార్చి 2.శ్రీ చైతన్య పాఠశాలలో వార్షిక క్రీడోత్సవం కన్నుల పండుగగా జరిగింది.ఈ కార్యక్రమానికి భారతదేశం తరఫున బంగ్లాదేశ్ లో జరిగిన రెండవ ఏషియన్ గేమ్స్ లో పాల్గొన్న అంతర్జాతీయ క్రీడాకారుడు వీరభద్రేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ మదార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.అనంతరం ముఖ్యఅతిథి వీరభద్రేష్ స్పోర్ట్స్ డే జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే ఆటలు ఆడడం అలవర్చుకోవాలని తద్వారా ఉల్లాసం ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ అలవడుతుందని,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తప్పకుండా చిన్నతనం నుండే విద్యార్థులను ఆటల్లో ప్రోత్సహించాలని తెలిపారు. తమ ప్రతిభను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో చూపడం వల్ల ఉన్నత చదువులకు, ఉద్యోగానికి మార్గం సులభం అవుతుందని తెలిపారు.విద్యార్థులకు, తల్లిదండ్రులకు,పాఠశాల సిబ్బందికి తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్ మాథుర్, స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజు,జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్లు కృష్ణారావు, పార్వతి,గౌతమి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బలగం మూవీ ఫేమ్ రాజు,వైస్ ప్రిన్సిపాల్ తబస్సుమ్ అఫ్షన్,డీన్ నరేష్,సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం, ప్రైమరీ ఇంచార్జ్ ప్రవల్లిక, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి షహనాజ్, పీఈటీలు యాకయ్య, రాకేష్, ప్రియాంక,సరిత, స్వాతి, ప్రత్యూష, మమత, దివ్య,నిఖత్,తరుణ్య పాల్గొన్నారు.

## మెగా ఆరోగ్య శిబిరం

### - వైద్యాధికారి డాక్టర్ కవిత



దంతాలపల్లి, మార్చి 2 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మార్చి 4న మెగా ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కవిత తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక హెల్త్ మిషన్ 100 రోజుల ఆరోగ్య కార్యక్రమాలలో భాగంగా మెగా ఆరోగ్య శిబిరాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లిలో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్,డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్ చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.6 రకాల ఆరోగ్య సమస్యల వైద్య నిపుణులుస్త్రీ వైద్య నిపుణులు,జనరల్ మెడిసిన్,చిన్నపిల్లల వైద్యులు,ఎముకల వైద్యులు,కంటి వైద్య నిపుణులు,దంత వైద్య నిపుణులు ఈ మెగా హెల్త్ క్యాంపులో పాల్గొని వైద్య సేవలను అందిస్తారు.కావున రెండు మండలాలలోని ప్రజా ప్రతినిధులు గ్రామ సర్పంచులు టామ్ టామ్ ద్వారా గ్రామాల వైద్య సిబ్బంది ద్వారా పై ఆరోగ్య సమస్యలు గల ప్రజలు వినియోగించుకునే లాగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## మండలంలోనే ఆదర్శవంతమైనదిగా తమ పాఠశాలను తీర్చిదిద్దుతాం

### - ప్రధానోపాధ్యాయులు నరేందర్







నెల్లికుదురు మార్చి 2 మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా సమయానికి పాఠశాలకు చేరేలా వాహనాన్ని అందించడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్ నరేందర్ అన్నారు.మారుమూల ప్రాంతాలనుండి పాఠశాలకు రాకపోకలలో ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల సౌకర్యార్థం మండలానికి చెందిన భూక్య వెంకన్న సోమవారం మండలంలోని పార్వతమ్మగూడెం ప్రాథమికోన్నత పాఠశాల వారికి ఒక వాహనం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి రాందాస్ మాట్లాడుతూఈ వాహనం అందుబాటులోకి రావడంతో దూర ప్రాంతాల విద్యార్థులు సమయానికి పాఠశాలకు హాజరవుతూ, విద్యను నిరంతరంగా కొనసాగించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందనిఅన్నారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల విద్యార్థుల చదువుకు ఒక ప్రోత్సాహకరమైన అడుగుగా నిలుస్తుందనిఅన్నారు.విద్యార్థుల సౌకర్యార్థం ఆలోచించి వాహనాన్ని బహుకరించడం ఎంతో అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంసభ్యులు ప్రవీణ్ నాయక్, వెంకటరత్నం, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్





జనగామ టౌన్ సూర్య మార్చి 02 మేజర్ న్యూస్ ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో భాగంగా జనగామ పట్టణంలోని ఏబివి జూనియర్ కళాశాల మరియు ప్రభుత్వ జూనియర్ కాలేజీ లని సోమవారం జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, హాజరు వివరాలు, సీసీ కెమెరాల పనితీరు, తాగునీరు, వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించాలని సూచించారు. అలాగే నిబంధనలు కచ్చితంగా పాటించాలని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కళాశాల నిర్వాహకులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు.

## క్లాస్మేట్ కు అండగా నిలిచిన ఎస్ఎస్సి 2000-01 బ్యాచ్ విద్యార్థులు





గూడూరు మార్చి 2 మేజర్ న్యూస్ (సూర్య) : తోటి క్లాస్మేట్ కు అండగా నిలిచిన ఎస్ ఎస్ సి 2000-01 విద్యార్థులు మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఎస్ ఎస్ సి 2000- 01 బ్యాచ్ లో చదివిన విద్యార్థులు తమతో చదివిన తోటి స్నేహితురాలు గూడూరు కు చెందిన బైరగోని సుహాసిని తల్లి అనారోగ్యంతో మరణించగా తన క్లాస్మేట్స్ అందరూ కలిసి తన ఇంటికి వచ్చి తనకు అండగా మేమున్నామనేటువంటి మనో ధైర్యాన్ని కల్పించి 53100 అక్షరాల యాభై మూడు వేల ఒక 100 రూపాయలు ఆమెకు ఆర్థికంగా సహాయం చేశారు ఈ కార్యక్రమంలో ఎండి సులేమాన్, గుండెబోయిన మల్లేష్, బట్టు సురేందర్, మెరుగు మధుకర్, చిక్కుల నరేష్, మండలం మల్లేష్, ఎస్కే చాంద్ పాషా, హెచ్ శివ, పాపాని శీను,,రాజేష్, సురేందర్, ఎస్కే సాయిని, బేగం వద్దకొండ, సునీత శారద, కవిత, జయసుధ,లలిత,క్లాస్మేట్స్ పాల్గొన్నారు.

# మీ సేవలో స్లాట్ బుకింగ్ చేసుకున్న దివ్యాంగులు యుడిఐడి సదరం క్యాంపుకు హాజరుకావాలి

జనగామ టౌన్ సూర్య మార్చి 02 మేజర్ న్యూస్: జనగాం జిల్లాలోని వివిధ రకాల వికలాంగులు కొత్త వారు, రెన్యూవల్ వారు మీ సేవ లో యూడిఐడి వెబ్సైట్ లో స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు రసీదులో ఉన్న ఫోన్ నెంబర్ కు మెసేజ్ వచ్చిన తేదీలలో జనగామ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో ఏర్పాటు చేసిన సదరం శిబిరానికి హాజరుకావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి వసంత కోరారు. ఈ నెల 6వ తేదీ నుండి కొనసాగే ఈ శిబిరం 6,9,11,12, 13,18,24,25,26,30వ తేదీలలో ఆర్థో, దృష్టి , వినికిడి లోపం,మానసిక, తల సేమియా, క్రానిక్ న్యూరాలజీ, సంబంధిత వికలాంగులకు డాక్టర్లచే క్యాంపులు నిర్వహి ంచబడు తుందన్నారు. కొత్తవి 292ఉండగా, రెన్యూవల్ 136 ఉన్నాయని మొత్తంగా 428మందికి అవకాశం ఉన్నదన్నారు. యుడిఐడి సదరం స్లాట్ బుకింగ్ కు మీ సేవ లో రూ.35 లు మాత్రమే చెల్లించాలని, సదరం సర్టిఫికెట్ లో 40 శాతం కన్నా తక్కువగా ఉండి రిజెక్ట్ అయిన వికలాంగులు మీ సేవలో యుడిఐడి వెబ్సైట్లో కొత్తగా నమోదు చేసుకునే అవకాశం ఉన్నద న్నారు. ఫోన్ కు మెసేజ్ వచ్చినవారు డాక్టర్ రిపోర్టులతో ఆధార్ కార్డు ఫోటో మీసేవ రసీదు తో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన శిబిరానికి హాజరు కాగలరని తెలియజేశారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9866460830 ను సంప్రదించాలని అన్నారు.

# శ్రామిక మహిళల ఉపాధి పై దాడికి వ్యతిరేకంగా పోరాడుదాం

- మార్చి 08 అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం వర్ధిల్లాలి.
- ప్రగతిశీల మహిళా సంఘం( పిఓడబ్ల్యు ) రాష్ట్ర ఉపాధ్యాక్షురాలు ఆగబోయిన నర్సక్క.



కొత్తగూడ మార్చి 08 (మేజర్ న్యూస్ (సూర్య) : మార్చి 08 అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం వర్ధిల్లాలని ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యవర్గం ముద్రించిన వాల్ పోస్టర్లను స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనం మరియు కిష్టాపురం గ్రామంలో కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ ఆగబోయిన నర్సక్క పాల్గొని మాట్లాడుతూ మార్చి 08అంటే మహిళలు తమ సమస్యలపై పోరాడాలనే స్ఫూర్తి పొందిన రోజు పోరాటాల ద్వారా హక్కులు దక్కుతాయని చాటి చెప్పిన రోజు. మహిళలకు సమాన హక్కు కావాలని మహిళలకు ఓటు హక్కు కావాలని ఎనిమిది గంటల పని దినం కోసం మెరుగైన పరిస్థితుల కోసం అలుపెరుగని పోరాటాలు చేసి అసమానత్వానికి అణిచివేతలకు వ్యతిరేకంగాను రాజీలేని పోరాటాలను నిర్వహించి మహిళలంతా ఒక్కటై గొంతు ఎత్తి చాటరు మార్చి 08 ని ప్రపంచ శ్రామిక మహిళా పోరాట దినంగా జరుపుతూ హక్కుల కోసం పోరాడాలని 1910 సంవత్సరంలో కమ్యూనిస్టు పార్టీ నాయకురాలు క్లారా జట్కిల్ ప్రతిపాదించారు అంతర్జాతీయ కమ్యూనిస్టు మహాసభ ఆమోదించి తీర్మానించింది దీనిని అనేక దేశాల్లో పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకు వెళ్తూ ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. 1975లో ఐక్యరాజ్యసమితి కూడా తీర్మానం చేసి తర్వాత అధికారికంగా భారతదేశంలో కూడా మార్చి 08ని అంతర్జాతీయ మహిళా పోరాట దినంగా జరుపుతుందని అన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ గ్రామీణ పథకాన్ని కొనసాగించాలని విపిజి రాంజీ పథకాన్ని వెనక్కి తీసుకోవాలని, పని హక్కులను అమలు చేయాలని నాలుగు లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకొని సంగటితో అసంఘటిత రంగాలలో మహిళల ఉపాధి భద్రతను కల్పించాలని, జీవించే హక్కును అరిస్తున్న మహిళల, పిల్లల అక్రమ రవాణాను, మద్యం మాదకద్రవ్యాలను, నీలి చిత్రాలను అరికట్టాలని గృహ కార్మికుల కేసులో సుప్రీంకోర్టు నిరుద్యోగాన్ని సాకుగా చూపుతూ కనీస వేతనాలు అవసరం లేదని వ్యాఖ్యానించడానికి వ్యతిరేకించాలని సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో సమాన అవకాశాల కోసం భూమి హక్కు స్వయం నిర్ణయ అధికార హక్కుకై పోరాడాలని మహిళలపై కొనసాగుతున్న లైంగిక హింసలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అంతిమంగా మహిళలకు రక్షణ లేని విలువలు లేని ఉపాధి లేని హింసించే వ్యవస్థగా మారిన ఈ మనువాద కార్పొరేట్ పాలనకు వ్యతిరేకంగా బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా మహిళలంతా ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు మండల కార్యదర్శి తోలెం నిర్మల, రమ, సంధ్య, లక్ష్మి, సృజన, మల్లమ్మ, బుర్కా సౌజన్య బంగారి కవిత, కల్తీ జ్యోతి, స్వరూప,సుమలత తదితరులు పాల్గొన్నారు.



# లింగాల జోగారెడ్డి ప్రథమ వర్ధంతి వేడుక

- ఘనంగా నివాళులర్పించిన మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్




లింగాలఘణపూర్ మార్చ్ 2 మేజర్ న్యూస్ (సూర్య) : రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దివంగత లింగాల జోగారెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం సోమవారం గ్రామంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, లింగాలఘణపురం మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి నర్సింహులు శివ కుమార్, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు లింగాజి, మరియు రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ ఉపాధ్యక్షురాలు చందన రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, లింగాల జోగారెడ్డి గారు పార్టీ బలోపేతానికి మరియు నిడిగొండ గ్రామ అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా ఆయన అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని వారు పేర్కొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ని కలిసిన మాజీ ఎంపిపి వెంకట్ లాల్



గార్ల, 02 మార్చి సూర్య (మేజర్ న్యూస్) మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ని గార్ల మాజీ ఎంపిపి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాలోత్ వెంకట్ లాల్ నాయక్ సోమవారం మర్యాదపూర్వకంగా, స్వయంగా కలెక్టర్ ఛాంబర్ లో కలిసి "బొకే" అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా సర్కిల్‌లోని డిఈకి ఆన్ మ్యాన్ కార్మికులు మెమొరాండం అందజేత

- తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ - సిఐటీయు హనుమకొండ జిల్లా అధ్యక్షులు బూర వరుణ్



ఆత్మకూరు మార్చి 02, మేజర్ న్యూస్ (సూర్య): సోమవారంతెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ కంపెనీ యూనియన్ - సిఐటియు రాష్ట్ర నాయకత్వం అధ్యక్ష కార్యదర్శుల పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు బూర వరుణ్ ఆధ్వర్యంలో హనుమకొండ సర్కిల్ ఆఫీస్ లో లంచ్ అవర్ నిరసన కార్యక్రమం నిర్వహించి, అనంతరం డీఈ టెక్నికల్ విజేందర్ రెడ్డి ని కలిసి ఆన్ మ్యాన్ కార్మికుల సమస్యలపై మెమోరాండం అందజేసినట్లు.. అనంతరం వరుణ్ గౌడ్ మాట్లాడుతూ ...రెగ్యులర్ ఉద్యోగులతో పాటు అంతే సమాన విధులు నిర్వహిస్తున్న ఆన్ మ్యాన్ కార్మికులకు న్యాయం జరగాలని, ట్రావెల్ అలవెన్సు సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా 2004లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో 7114 మందిని ఏ విధంగా అయితే డిపార్ట్మెంట్లో విలీనం చేసుకుని కాంట్రాక్టు జూనియర్ లైన్మెన్ గా గుర్తించారో ! అదేవిధంగా ఇప్పుడు కూడా 1607 మంది అన్ మ్యాన్ కార్మికులను కాంట్రాక్టు జూనియర్ లైన్మెన్ గా డిపార్ట్మెంట్లో విలీనం చేసుకోవాలని మెమోరాండంలో పేర్కొన్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు సంతోష్, రాజు, వాజిద్, రంజిత్, హన్మకొండ సర్కిల్ పరిధిలోని అన్ మ్యా న్ కార్మికులు పాల్గొన్నారన్నారు..

# అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఆత్మకూరు

- 54 కోట్లతో ప్రతి ఇంటికి సోలార్ ఏర్పాటు
- గెలిచిన మూడు నెలల్లోనే 30 లక్షల రూ,సిసి రోడ్స్
- మరో 35 లక్షలతో ఎస్సీ,ఎస్టి సబ్ ప్లాన్ రోడ్లు
- 60 లక్షలతో ప్లాస్టిక్ చెత్త శుద్ధీకరణ కేంద్రం
- గ్రామపంచాయతీ నిధులతో డ్రైనేజీలు
- ఎమ్మెల్యే రేవూరి,కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి అండదండలతో ఆదర్శంగా అభివృద్ధి



ఆత్మకూరు మార్చి 02, మేజర్ న్యూస్ (సూర్య): గతంలో చేసిన అభివృద్ధిని చూసి ఆత్మకూరు ప్రజలు ఆదరించి సర్పంచ్ గా రెండోసారి గెలిపించడంతో ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి రాష్ట్రానికే ఆత్మకూర్ ను ఆదర్శంగా సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి- రాజు అభివృద్ధి చేస్తున్నారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ 35 లక్షలతో ఎస్సీ,ఎస్టి సబ్ ప్లాన్ నిధులతో రోడ్లు ,బీసీ కాలనీ, ముదిరాజ్ కాలనీలలో 30 లక్షల జనరల్ ఫండ్ నుండి సిమెంట్ రోడ్లను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఆత్మకూరు ప్రజలు ఆదరించి సర్పంచిగా పర్వతగిరి రాజును గెలిపించారు.ఎంతో కష్టపడి ప్రభుత్వం నిధులతో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారంతో గ్రామాన్ని రాష్ట్రానికే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దామని సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి-రాజు అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఆదరించి రెండవసారి సర్పంచ్ గా గెలిపించడంతో మరింత బాధ్యతతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సహకారంతో 54 కోట్లతో ప్రతి ఇంటికి ఆత్మకూరు గ్రామంలో సోలార్ విద్యుత్ పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయించామన్నారు. గ్రామంలో డంపింగ్ యార్డ్ లేకపోవడంతో ఇబ్బంది లేకుండా 60 లక్షలతో ప్లాస్టిక్ చెత్త శుద్ధీకరణ ప్లాంటును ఏర్పాటు చేయించామని అన్నారు. గ్రామపంచాయతీ నిధులతో పలు కాలనీలలో సైడ్ డ్రైనేజీలు ఏర్పాటు చేపిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి అండదండలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.ఆత్మకూరు గ్రామాన్ని జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీగా అభివృద్ధి చేయడమే మా లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఆత్మకూరు ప్రజల సహకారంతో ఆత్మకూరును ఎంతో అభివృద్ధి చేసి చూపిస్తానని సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరీ - రాజు తెలియజేశారు.

# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి మార్చి 02 మేజర్ న్యూస్ : సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ (86)అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా స్వీకరించిన పలు ఫిర్యాదుల వివరాలా ప్రకారం జాఫర్గఢ్ మండలం, తమ్మడపల్లి గ్రామానికి చెందిన లోకిని కిష్టయ్య, తనకు సర్వే నంబర్ 173 లో 7 గుంటలు, 324/బి లో 36 గుంటల భూమి కలదని, తన పేరున పట్టా పాస్ బుక్ జారీ చేయుట కొరకు దరఖాస్తు చేసుకున్నారు. కొడకండ్ల మండలం, రంగాపురం గ్రామానికి చెందిన నలమాస నర్సమ్మ, తన భర్త కల్లు గీత కార్మికుడిగా చేస్తూ అనారోగ్యంతో మరణించాడని, తాను ఒంటరి మహిళ అయినందున ఒంటరి మహిళ పింఛను ఇప్పించుటకు తగిన చర్యలు తీసుకోవాలని వేడుకుంటూ దరఖాస్తు చేసియున్నారు. తరిగొప్పుల మండలం, అబ్దుల్ నాగారం గ్రామానికి చెందిన బాషబోయిన ఉప్పమ్మ, తన ఇందిరమ్మ ఇంటికి కిచెన్ లో మెట్ల నిర్మాణం గురించి విన్నవిస్తూ అర్జీ చేశారు. జాఫర్గఢ్ మండలం, రఘునాథపల్లె గ్రామానికి చెందిన ఎడ్ల స్వప్న, తనకు ఎకరం 27 గుంటల భూమి కలదని, ఆ భూమిని రికార్డులో తన పేరును నమోదు చేయించగలరని వినతిపత్రం సమర్పించనైనది.ఈ ప్రజావాణిలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, డీఆర్డీఓ వసంత, జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతి, డీఏఓ అంబికా సోనీ, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై అమెరికా దాడిని ఖండించండి

## - సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీనాయకులు కా.గోపన్న

కొత్తగూడ మార్చి 08 (మేజర్ న్యూస్ (సూర్య) అమెరికా, దాని తొత్తు అయిన ఇజ్రాయిల్ ఇటీవలే నుండి ఆసియా పై తమ దాడులను తీవ్ర తరం చేయడాన్ని, దీని పరా కాష్టయే నేడు కొనసాగిస్తున్న ఇరాక్ పై దాడిని సీపీఐ (ఎం ఎల్) న్యూడెమొక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీనాయకులు కా,గోపన్న ఖండించారు. ఈ సందర్భంగా వారు .మాట్లాడుతూ.ఇటీవలే ఇజ్రాయెల్ వెళ్లి శాంతి రూపంలో పిలుపిచ్చిన మోడీ అమెరికా సామ్రాజ్యవాదం తో చేతులు కలిపి ప్రపంచ దేశాల పై, ప్రజలపై దాడి చేసే హక్కు లేదనితీవ్రంగావ్యతిరేకిస్తుందనీ.అక్రమంగా చేసే ఈ దాడులు, చంపడాలు వీరు చెప్పే ఉగ్రవాదుల దాడుల కంటే లక్షల రెట్లు మిన్నగా ఉంటాయి. అధికారంలో ఉండి తమ దేశ ప్రజల పై, ప్రపంచ ప్రజలపై సామూహికంగా ఖూనిలు చేయొచ్చన మాట. ఇప్పటికే వెనిజులా అధ్యక్షుడిని అమెరికా కిడ్నాప్ చేసింది. ఆ దేశ ఆయిల్ సంపదని తను కంట్రోల్ లోకి తెచ్చుకున్నది. ఇప్పుడు దాని కన్ను ఇరాన్ పై పడింది. ఇంకేమైనా సిగ్గు మిగిలి ఉంటే, మోడీ ప్రభుత్వం ఈ దాడిని ఖండించాలి. అమెరికా, ఇజ్రాయెల్ లు ఇరాన్ పై దాడిని విరమించుకోవాలీ ఈ దాడి ఇరాన్ కి మాత్రమే పరిమితమైంది కాదు. దీనితో ప్రపంచ ప్రజలు అనేక కష్ట నష్టాలను ఎదుర్కోవల్సి వుంటుంది. ఆయిల్, దాని పై ఆధార పడే అన్ని విభాగాల ధరలు ఆకాశాన్ని అంటుకొని పోతాయి. ఈ ప్రాంతీయ యుద్ధాల పరిణామ క్రమమే ప్రపంచ యుద్ధానికి దారి తీస్తుంది. ఇదే ఉత్పన్న మైతే మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాల కంటే తీవ్రంగా నష్ట పోతాం. అందుకే ఈ దాడికి వ్యతిరేకంగా ప్రపంచ ప్రజలు పోరాడుతున్నారు. అందులో భాగంగానే మన భారత దేశ ప్రజలు పోరాడాలిఅని అన్నారు.

# ఎట్టకేలకు వచ్చిన సిగ్నల్..

## - గుండంపల్లి వాసుల హర్షం



కొత్తగూడ మార్చి 02 (మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తగూడ మండలంలోని గుండంపల్లి గ్రామస్తుల నిరీక్షణకు తెరపడింది. గత కొన్నాళ్లుగా సెల్ ఫోన్ సిగ్నల్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న వినియోగదారులకు నేడు ఊరట లభించింది.గ్రామంలో బి ఎస్ ఎన్ ఎల్ టవర్ ఏర్పాటు చేసి చాలా రోజులు గడుస్తున్నప్పటికీ, సిగ్నల్ అందక ప్రజలు ఇబ్బంది పడ్డారు. అధికారులు, నాయకుల చొరవతో నేడు టవర్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడంతో, మొబైల్,ఫోన్లలోబిఎస్ఎన్ఎల్ సిగ్నల్ ప్రత్యక్షమైంది.ఇన్నిరోజులు టవర్ ఉండి సిగ్నల్ రాకపోవడంతో నెట్‌వర్క్ కోసం గ్రామస్తులు పడ్డ కష్టాలు అన్నీ ఇన్నీ కావు. నేడు సిగ్నల్ రావడంతో ఫోన్ కాల్స్, ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. దీనిపై స్థానిక బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు ప్రత్యేక ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. సిగ్నల్ పునరుద్ధరణతో విద్యార్థులకు, ఆన్‌లైన్ సేవలకు ఇకపై ఎటువంటి ఆటంకం ఉండదని గ్రామస్తులు భావిస్తున్నారు.ప్రభుత్వ నెట్‌వర్క్ అయిన బిఎస్ఎన్ఎల్ సేవలు మారుమూల ప్రాంతాలకు కూడా చేరడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. బిఎస్ఎన్ఎల్ నూతన కనెక్ట్ కోసం కావలసిన వారందరికీ బిఎస్ఎన్ఎల్ సిమ్ లు అందజేశారు.

# మహిళా సమాఖ్య భవనానికి భూమిపూజ చేసిన సర్పంచ్ కల్పన రాజిరెడ్డి



బచ్చన్నపేట మార్చ్ 02 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని లక్ష్మాపురం గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. స్థానిక ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ సర్పంచ్ కల్పన రాజిరెడ్డి అభివృద్ధి దిశగా తొలి అడుగులు వేస్తున్నారు. గ్రామ మహిళల సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ మహిళా సమాఖ్య భవనం నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కల్పన రాజిరెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ ప్రజలకు మంచినీటి ఉచిత సౌకర్యం కల్పించడం ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. అలాగే గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్‌ను సిద్ధం చేసి ప్రతి వీధిలో చెత్తను సేకరిస్తున్నామని తెలిపారు.గ్రామంలో స్వచ్ఛతతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని, ప్రజల సహకారంతో లక్ష్మాపురాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పట్ మహేష్, నూకల రాజిరెడ్డి, నూకల బాల్రెడ్డి, పల్లపు రామకృష్ణ, ఇమ్మడి పుష్ప శ్రీకాంత్, రాజు,ఇమ్మడి కవిత,నిర్మల, మహాలక్ష్మి, నవ్య తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ కులస్తులు కట్టుబాట్లకు కట్టుబడి ఉండాలి

**- తంగేళ్ల భాస్కర్.**

నల్లబెల్లి, మార్చి 2 , మేజర్ న్యూస్ సూర్య, కట్టుబాట్లను బాధ్యతగా తీసుకొని ఆత్మగౌరవంతో బతకడం కోసం నియమాలకు కుల పెద్దలకు గౌరవప్రదంగా నిలగవలసిన అవసరం ఎంతైనా ఉందని తంగేళ్ల భాస్కర్ అన్నారు. మన కులం కాకుండా మన కులంలో కొందరు చిచ్చు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్న సందర్భంలో మనం వాళ్ళ ఉచ్చు లో పడకుండా చాకచక్యంగా మెదులుకోవలసిన అవసరం ఉంది. వేరే కులం వారి కి కట్టుబాట్లు ఎలా ఉన్నాయో మనకు కూడా ఆ కట్టుబాట్ల యొక్క విధానాన్ని అమలు పరుచుకోవాలి మనలో మనకు చిచ్చు పెట్టి మన మధ్య ఒక వేరు బంధాన్ని ఏర్పాటు చేస్తారు అది గమనించకుండా మనం మూర్ఖంగా మారి పోయినట్లయితే మన కులం వారు అవమానానికి గురి అవుతున్నారు. విజ్ఞత వినయం నాగరికత సమాజం పట్ల అవగాహన సంఘంతో నడుచుకునే విధానం గురుతర బాధ్యత వినయముతో మెదలగలిగే మన నాయి బ్రాహ్మణులు బయటికి కులస్తుల మాయలో పడవద్దు అనేది ఒక సందేశం. క్షవరవృత్తిని నమ్ముకుని జీవితాన్ని నమ్ముకునే మనం గడపాల్సిన మనం మన కులానికి అద్దువస్తు క్రూరత్వాన్ని ప్రదర్శిస్తుంటే మనం వారి వెంట ఉండడం సమాజసమేనా ఆలోచించండి కుల ద్రోహులుగా మారకండి. చదువు సంస్కారం ఉండి కూడా ఒక అనామకునిగా ఆటవిక పద్ధతిలో నడవడం ఎంతవరకు సత్యము మీరు ఆలోచించావాల్సిందిగా కోరుతున్నాం. ఊరు ఆస్తిగా కట్టుబాట్లు ఊపిరిగా చేసుకొని మన యొక్క జీవన విధానాన్ని నడుపుకుంటున్న తరుణంలో బయటి కులస్తుల కారు చిచ్చులు పెడితే మన మనుగడ ప్రశ్నార్థకం అవుతుంది తెలుసుకోవాలి.ఒకపక్క ప్రభుత్వాలు మన పైన చిన్నచూపు చూస్తున్నాయి మరోపక్క కార్పొరేట్ వ్యవస్థ మనల్ని వెన్నుపూస విరగ్గొడుతుంది అందుకు తగ్గట్టుగా మన కులం వాళ్లే మన పైన దౌర్జన్యాలు దుర్మార్గాలు బయటి కులస్తులతో చేతులు కలపడం వారితో మమేకమవడం ఇది ఎంతవరకు సమంజసం ఇది ఒక హేయమైన చర్యగా భావిస్తున్నాం ఇది విచారకరం.కుల నిర్మాణం చేయవలసిన మనం కుల ద్రోహులుగా మారి సంఘవిద్రోహశక్తులుగా అవతరించడం మన మనుగడకు తీరని దెబ్బ ఈ నడవడిక అతిపెద్ద క్రూరత్వం. సిగ్గుమాలిన పనులు చేస్తూ పైగా కులాన్ని ధిక్కరించడం అవమానపరచడం ఏదైనా చేయడం సమంజసమేనా కులాన్ని నమ్ముకుని కులవృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న మన కులం వారికి ద్రోహం చేసినట్టే అవుతుంది ఇప్పటికైనా కుల ద్రోహులు కన్ను తెరిచి కుల కట్టుబాట్లకు పెద్దల నిర్ణయాలకు కట్టుబడి కుల సమస్యలకు సమస్యల పరిష్కారానికి ముందుకు రావాల్సిందిగా



కోరుతున్నాం . వృత్తిని నమ్ముకున్న వారికి ద్రోహం చేయకుండా సంఘవిద్రోహులుగా మారకుండా ఇతర కులస్తులను వెంటబెట్టుకొని మన కులస్తులను అవమానపరచడం సమంజసమైన విషయం కాదు అర్థం చేసుకోవాలి అందుకు కుల ద్రోహులుగా మారకండి కులంతో కట్టుబడి ఉండాలి ముందుకు రావాలి మనం మనం ఒక్కటైతే సమస్యలు ఏమీ ఉండవు ఆలోచించి రావాలి చేయి చేయి కలపాలి ఈ కార్యక్రమం లో వేణు తంగేళ్ల అనిల్ తంగేళ్ల శీను తంగేళ్ల రమేష్ యాదగిరి నరేష్ పాల్గొన్నారు

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**- జిపిఎస్ బేతంచర్ల పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం**



గూడూరు మార్చి 2 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని జిపిఎస్ బేతంచర్ల పాఠశాలలో సోమవారం రోజున ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు ప్రధానోపాధ్యాయులుగా చాపల అఖిల్ ఉపాధ్యాయులుగా కుంజ లాస్యం ఊకె మేరీ ప్రియ ఎం మనస్విని మునివర్ధన్ రాకేష్ సంజయ్ కుమార్ జడ్జిమెంట్ గా వ్యవహరించిన ఉపాధ్యాయులు మోకాళ్ళ వెంకన్న టీచర్ దారం వెంకటేశ్వర్లు జడ్జిమెంట్ గా వ్యవహరించారు అనంతరం ముందస్తుగా హోలీ పండుగ రంగోలిని నిర్వహించుకున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముయ్యబోయిన వెంకన్న అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గూడూరు ప్రధానోపాధ్యాయురాలు తాటి అమృత, వాలు, పాఠశాల ఉపాధ్యాయులు రేగ సాంబయ్య, సుంచ లక్ష్మయ్య, వనవాసి ఉపాధ్యాయిని ఈసం విమలత, అంగన్వాడి ఆయా కొట్టెం పూలమ్మ, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి





బచ్చన్నపేట మార్చ్ 02 మేజర్ న్యూస్ (సూర్య) మనిషి జీవితంలో కోల్పోయిన వ్యక్తి స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరు. అలాంటి విషాద సమయంలో కుటుంబానికి అండగా నిలవడం ఎంతో ధైర్యాన్ని ఇస్తుంది. అదే భావంతో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.బచ్చన్నపేట మండలంలోని గోపాల్ నగర్ గ్రామ సర్పంచ్ పెరబోయిన కళ్యాణి తండ్రి నీల కేశయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. తమ్మడపెల్లి గ్రామానికి చెందిన కంసాని బుచ్చి రెడ్డి తల్లి కంసాని లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.బాధలో ఉన్న కుటుంబాలకు ఆత్మస్థైర్యం కలిగించేలా మాటలతో ఓదార్పునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు ఫిరోజ్, గంగం సతీష్ రెడ్డి, పరుశరాములు, రాజు, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షుల శిక్షణ శిబిరంలో పాల్గొన్న లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ




జనగామ జిల్లా సూర్య ప్రతినిధి మార్చి 02 మేజర్ న్యూస్): వికారాబాద్‌లో నిర్వహించిన డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో భారత జాతీయ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల డీసీసీ అధ్యక్షులు పాల్గొని పార్టీ బలోపేతంపై విస్తృతంగా చర్చించారు. సమావేశం అనంతరం రాహుల్ గాంధీ జనగామ డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్ తో ప్రత్యేకంగా మాట్లాడారు. జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని, అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తలను కలుపుకొని ఏకతాటిపైకి తీసుకువచ్చి క్షేత్ర స్థాయిలో చురుకుగా పనిచేయాలని సూచించారు. రాబోయే ప్రతి ఎన్నికల్లో డీసీసీ అధ్యక్షులకు అవసరమైన అన్ని రకాల అధికారాలు కల్పించబడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ని కలవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానని, ఆయనను దేశ ప్రధానిగా చూడటమే తన లక్ష్యమని పేర్కొన్నారు. జనగామ జిల్లాలో ప్రతి ఒక్కరికి, ప్రతి గ్రామానికి ప్రభుత్వ పథకాలు చేరేలా, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందేలా అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేస్తూ జిల్లాలో డీసీసీ కమిటీ, బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల పనితీరును మరింత మెరుగుపరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ శిక్షణలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులకు సర్టిఫికెట్లు జారీ చేసి, జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్ ని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో జరిగే పార్టీ బలోపేత కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ తో మరియు వారి కుటుంసభ్యులతో కాసేపు మాట్లాడారు .ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు, డీసీసీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 10 వరకు మోడల్ స్కూల్ దరఖాస్తు గడువు పొడిగింపు

**- ప్రిన్సిపల్ డాక్టర్ జి. అనిత**






కమలాపూర్ మార్చి 02 మేజర్ న్యూస్ సూర్య : 2026-27 విద్యా సంవత్సరం గాను తెలంగాణ మోడల్ స్కూల్ లో 6 వ తరగతి కొరకు తీసుకునే దరఖాస్తులను మార్చి 10 వరకు పొడిగించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. అనిత ఒక ప్రకటన లో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తెలంగాణ మోడల్ స్కూల్లో అడ్మిషన్ కొరకు విద్యార్థులు తమ ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్, కులము, ఆదాయ పత్రాలతో దగ్గరలో ఉన్న మీ సేవలో అప్లై చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 19 న ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు 7 వ తరగతి నుండి 10 వ తరగతి కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు సకాలంలో పరీక్షకు హాజరు కావాలని అన్నారు.

# రాత్రింబవళ్లు ప్రజలకు రక్షణగా సీసీ కెమెరాలు

- 92,000 విలువ చేసే 12 సీసీ కెమెరాలు సొంత ఖర్చులతో అమర్చిన గాజుల రమేష్
- గాజుల రమేష్ ను అభినందించిన కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి
- నిఘా నీడలో గూడూరు గ్రామం
- సీసీ కెమెరాలను ప్రారంభించిన ఏసిపి



కమలాపూర్ మార్చి 02 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామంలో గాజుల రమేష్ (చిన్న) తన సొంత ఖర్చులతో దాదాపు 92,000 వేల విలువ చేసే 12 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాలను కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత ఖర్చులతో గ్రామ ప్రజల మంచి కోసం రమేష్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. గత కొద్ది రోజులుగా కమలాపూర్ మండల పరిధిలో జరుగుతున్న మోటార్ దొంగతనాలను అరికట్టేందుకు ఈ సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగిన సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చునని, రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రతి ఒక్కరు నిఘా ఉంచాలని ఎలాంటి సమాచారం ఉన్న వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ముఖ్యంగా గ్రామంలో యువకులు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. జరుగుతున్న సైబర్ నేరాల పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని, ఫోన్ కు ఎలాంటి లింకులు వచ్చిన ఓపెన్ చేయవద్దని సూచించారు. మానవ తప్పిదం వల్లనే సైబర్ నేరాలు పెరుగుతున్నాయని తెలిపారు. గాజుల రమేష్ వలె సేవా దృక్పథంతో మరింత మంది ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ ఇన్స్పెక్టర్ పులిగిల్ల నవీన్, సబ్ ఇన్స్పెక్టర్ వడ్డే దిలీప్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి

- నివాళులర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాలం సునీత రవీందర్ రెడ్డి

మరిపెడ,మార్చి 02,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మున్సిపాలిటీ లో మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు 91వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీపాదర రావు స్పీకర్ గా ఉన్న కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభలో సభ్యుల క్రమశిక్షణ పెరిగింది.ప్రజలకు ఉపయోగపడే చర్చలన్నీ గౌరవ ప్రధంగా జరిగేలా చూశారని అన్నారు.తండ్రి స్ఫూర్తిని ఆయన కుమారుడు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఐటీ పరిశ్రమల శాసన వ్యవహారాల శాఖలను నిర్వహిస్తూ అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నారు.తండ్రి అందించిన విలువలు ప్రజల మధ్య ఉంటూ చేసే రాజకీయం ఆయన నడకలో పాలనలో ప్రతిబింబిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు జాటోత్ సురేష్ , బోడ భాస్కర్,మెరుగు రాము,కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ బాలమణిని సన్మానించిన కవులు కళాకారుల ఐక్యవేదిక



జనగామ జిల్లా, సూర్య ప్రతినిధి మార్చి 02 మేజర్ న్యూస్): జనగామ మున్సిపల్ చైర్మన్ ఎన్నికైన కడకంచి బాలమణిని సోమవారం జనగామలో కవులు కళాకారుల ఐక్యవేదిక సన్మానించింది.జనగామ పట్టణంలో కళా,సాహిత్య రంగాల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేయాలని ఐక్యవేదిక బాధ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక బాధ్యులు జి.కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి, అయిలా సోమనర్సింహాచారి, లగిశెట్టి ప్రభాకర్, పొట్టబత్తిని భాస్కర్, లక్ష్మణ్ గౌడ్, సాయికిరణ్ పాల్గొన్నారు.

## హోలి హోలీల రంగ హోలీ చెమ్మ ఖేలిరా హోలీ

- ఆట పాట చెప్పట్లతో మారుమోగిన వాడలు



గార్ల, 02 మార్చి సూర్య (మేజర్ న్యూస్) కాముని పండగను పురస్కరించుకొని మహిళలు హోలీ హోలీల రంగ హోలీ చెమ్మాఖేలీరా హోలీ అంటూ.. ఒక పక్క మరొక పురుషులు కొలలతో కాముడు కాలే కరిమొగ్గయే.. అంటు ఆట పాట లతో పాటు చెప్పట్లతో వాడలు సోమవారం మారుమోగాయి. మండలంలో హోలీ పాటల సందడి నెలకొంది.

## ఉగాది మెగా పురస్కారం అందుకున్న నిశాంత్ శర్మ



నర్సంపేట మార్చి 02, సూర్య మేజర్ న్యూస్ : నర్సంపేట శ్రీ మాతంగి రాజ్యశ్యామల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెన్నంపెల్లి నిశాంత్ శర్మ అవధాని నీ అబ్దుల్ కలాం మెమోరియల్ అవార్డుతో సత్కరించిన మెగా ఫౌండేషన్. హైదరాబాదులోని బిర్ల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మెగా ఈవెంట్స్ ఫౌండేషన్ కం మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం మెమోరియల్ అవార్డ్ ను సోమవారం రోజు హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో ఉగాది మెగా పురస్కారం అందుకున్న నర్సంపేట శ్రీ మాతంగి రాజ్యశ్యామల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెన్నంపెల్లి నిశాంత్ శర్మ ని మాజీ మంత్రి సినీ ప్రముఖులు డాక్టర్ బాబు మోహన్ అవార్డుతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెగా ఫౌండేషన్ చైర్మన్ శిరీష రెడ్డి ఇతర ప్రముఖులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య జన్మదిన వేడుకలు



లింగాలఘణపూర్ మార్చ్ 2 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య జన్మదిన వేడుకలు స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ నెల్లుట్ల గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల రాహుల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రాజయ్య గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నల్ల రాహుల్ మాట్లాడుతూ.. డాక్టర్ తాటికొండ రాజయ్య నిరంతరం ప్రజా క్షేమం కోసం తపించే నాయకుడని కొనియాడారు. భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నెల్లుట్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు రాజయ్య అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్ కు ఘనసత్కారం

- విలేకరుల ఆధ్వర్యంలో శాలువాతో అభినందనలు



నర్సంపేట మార్చి 02 , సూర్య మేజర్ (న్యూస్) నూతనంగా ఎన్నికైన నర్సంపేట మున్సిపాలిటీ చైర్మన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ లను స్థానిక విలేకరులు శాలువాతో ఘనంగా సత్కరించారు. పట్టణ అభివృద్ధి పట్ల చైర్మన్ కట్టుబాటును ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పార్కు నిరుపయోగకరంగా ఉండటం గురించి తెలియ పరిచారు.ఈ సందర్భంగా మాట్లాడిన చైర్మన్ పెండెం శ్రీ లక్ష్మీ, విలేకర్లు చెప్పిన పార్కు ఆశం పై స్పందిస్తూ,పట్టణ పరిశుభ్రత, తాగునీరు, డ్రైనేజ్ సమస్యల పరిష్కారం, రోడ్ల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రజల సహకారంతో నర్సంపేటను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.విలేకరులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను సమయానుకూలంగా వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యత తమదని, మున్సిపాలిటీతో సమన్వయంతో పని చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో భూక్యా వెంకన్న, పాలడుగుల రవి, కృష్ణా, సుమన్, నరేష్ మరియు పలువురు మీడియా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## ముల్కనూర్ ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల గడువు పొడిగింపు

భీమదేవరపల్లి, మార్చి 02(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్ 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల దరఖాస్తు గడువును మార్చి 10 వరకు పొడిగించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ రెహమాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతిలో 100 సీట్లు అందుబాటులో ఉండగా, 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీకి కూడా ఇదే గడువు వర్తిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు మార్చి 10లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మీ సేవ కేంద్రాలు లేదా సమీప ఇంటర్నెట్ సెంటర్లలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులకు సంబంధిత అధికారిక వెబ్‌సైట్ లో వివరాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 19న నిర్వహించనున్నారు. మరిన్ని వివరాలకు సంబంధిత మోడల్ స్కూల్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



తరిగొప్పుల మార్చి 2 మేజర్ న్యూస్ సూర్య తరిగొప్పుల మండలంలోని మాన్సింగ్ తండా గ్రామానికి చెందిన భూక్య శ్రీను కుటుంబ పోషణ కోసం విదేశాలకు వెళ్లి మృతి చెందగా ఎమ్మెల్యే సోమవారం రోజున మండలంలోని బిఆర్ఎస్ నాయకులతో వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని నింపారు కుటుంబ పెద్ద కోల్పోవడం చాలా దురదృష్టకరమని మీ కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జనగామ అభివృద్ధే లక్ష్యం ప్రజా సేవే ధ్యేయం

## - నూతన కలెక్టర్‌తో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి భేటీ





జనగామ జిల్లా సూర్య ప్రతినిధి మార్చి 02 మేజర్ న్యూస్: జనగామ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందీప్ కుమార్ ఝూను సోమవారం జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుష్పగుచ్ఛం అందించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కలెక్టర్ తో పలు అభివృద్ధి పనులు, సమస్యలపై భేటీ అయ్యారు. ఈ భేటీకి జనగామ మున్సిపాలిటీ పరిధిలోని నూతన కౌన్సిలర్లు, పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. సమావేశంలో ఎమ్మెల్యే పల్లా ప్రతి కౌన్సిలర్‌ను కలెక్టర్‌కు వ్యక్తిగతంగా పరిచయం చేస్తూ, వారి వార్డు పరిధిలో ఉన్న ముఖ్య సమస్యలను వివరించారు. ప్రజలతో నిత్యం మమేకమై పనిచేస్తున్న ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను కూడా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ తో అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే పల్లా చర్చ జనగామ మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్‌ను కోరారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, శానిటేషన్, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి పెట్టాలని,పట్టణ ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రాధా న్యంగా తీసుకుని త్వరిత గతిన పరిష్కరించేందుకు పరిపాలన యంత్రాంగం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జనగామ మున్సిపాలిటీని అందమైన, పరిశు భ్రమైన పట్టణంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరి ష్కారంలో ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో ముందుకు సాగితే అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ స్పందించి మాట్లాడారు..ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా తనను సంప్రదించాలని ప్రజా ప్రతినిధులకు సూచించారు. ప్రభుత్వం, పరిపాలన సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి లక్ష్యాలను సులభంగా సీవీ సాధించవచ్చని అన్నారు. జనగామ పట్టణ సుందరీకరణకు, మౌలిక వసతుల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వం కేంద్రీకృత టెండర్ల విధానం అమలు చేయడమంటే చేనేతల పొట్ట కొట్టడమే

## - టెండర్ విధానాన్ని రద్దుచేసి టెస్కో ద్వారానే వస్త్ర ఉత్పత్తులను ప్రభుత్వ సంస్థలకు అందించాలి.
## - చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వెంకట్రాములు



హనుమకొండ టౌన్, మార్చి 2, మేజర్ న్యూస్ సూర్య, రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంస్థలకు అందించే వస్త్ర ఉత్పత్తులను కేంద్రీకృత టెండర్ల విధానం ద్వారా అమలు చేయాలని నిర్ణయించడం చేనేతల పొట్టగొట్టడమేనని వెంటనే ఈ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులు ఇప్పటికే సరైన పనులు లేక దుర్భరంగా జీవిస్తుంటే టెండర్ విధానం అమలయితే వారి పరిస్థితి పెనం మీది నుండి పొయ్యిలో పడ్డట్టుగా ఉంటుందన్నారు. గురుకుల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాలు, కస్తూర్బా విద్యాసంస్థలు వివిధ ప్రభుత్వ శాఖలకు తెలంగాణ రాష్ట్ర హైండ్లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (టెస్కో) ద్వారా అందించే విధానాన్ని రద్దుచేసి ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు జరుగు తున్న కుట్రలను నిశితంగా విమర్శించారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పిస్తామని వారిని అన్ని విధాల ఆదుకుంటామని ఎన్నెన్నో వాగ్దానాలు చేసిన పాలకులు వాటన్నిటినీ తుంగలో తొక్కి చేనేత రంగాన్ని దెబ్బతీసే విధానాలను అనుసరించడం దుర్మార్గమన్నారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాలతో పాటు నల్లగొండ తదితర జిల్లాలలోని కొన్ని ప్రాంతాల్లో గత అనేక సంవత్సరాలుగా వేలాది మంది చేనేత కార్మికులు చేనేత సహకార సంఘాల ద్వారా టెస్కోకు కావలసిన వస్త్రాలు బెడ్ షీట్స్ కార్పెట్లు మొదలైనవి తయారుచేసి అందిస్తున్నదన్నారు. రాష్ట్రంలోని చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే సదుద్దేశంతో మార్చి 11, 2024న జీవో ఇచ్చిన ప్రభుత్వం దాన్ని అమలు జరపకుండా పక్కనపెట్టి ఇతర ప్రైవేటు సంస్థల ద్వారా కొనుగోలు చేయాలని నిర్ణయించడం దుర్మార్గమన్నారు. చేనేత కార్మికుల ఉపాధిని దెబ్బతీసి, వారి నోట్లో మట్టి కొట్టే విధానాన్ని మానుకొని బెడ్ షీట్స్, కార్పెట్స్ ఇతర బెడ్డింగ్ మెటీరియల్ కోసం టెస్కోకు ఆర్డర్లు ఇవ్వాలని, చేనేత కార్మికుల ఉపాధిని పరిరక్షించడంతో పాటువారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుంటే చేనేతల పోరాటాలు చవి చూడవలసి వస్తుందని వెంకట్రాములు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంను సందర్శించిన తనిఖీ బృందం








నల్లబెల్లి ,మార్చి 2, మేజర్ న్యూస్ సూర్య, మండలంలోని కె.జి.బి.వి కళాశాల ను జిల్లా ప్యానెల్ ఇన్ స్పెక్టన్(తనిఖీ) సోమవారం నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి టీం2 బృందం సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదిలో ఉపాధ్యాయిని ల బోధనను పరిశీలించారు.ఇంటర్,పదవ తరగతి పరీక్షలు కు హాజరయ్యే విద్యార్థుల పట్ల తగిన శ్రద్ధ వహించి, ఉత్తమ ఫలితాలను సాధించడానికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని సూచించారు..లెర్నింగ్ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రామ్, కంటిన్యూ కాంప్రహెన్సివ్ ప్రోగ్రామ్ అమలు తీరును రోజువారీ రిజిస్టర్ లను, వివిధ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి,పలు సూచనలు చేశారు.ఈ బృందం లో ఆనంద మోహన్ రావు,టి.శ్రీనివాస రావు, రామసంతోష్, డా.వీ.భాస్కర్,మంద రాజు,చక్రవర్తుల నాగార్జున రావు,చిట్టిబోతుల సంపత్ , కళాశాల స్పెషల్ ఆఫీసర్ సునిత మరియు కళాశాల పిజి సిఆర్‌టి, సిఆర్‌టి, బృందం పాల్గొన్నారు.

# 14వ వార్డులో మిన్నంటిన హోలీ కాముని పండుగ సంబరాలు

## - ఆటపాటలతో హోరెత్తిన వీధులు



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి మార్చ్ 02 మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని 14వ వార్డులో హోలీ (కాముని పండుగ) వేడుకలు కౌన్సిలర్ తిరువాయిపాడి అండాలు, వార్డ్ నాయకులు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. సోమవారం ఉదయం నుండే వార్డులోని వీధులన్నీ మహిళలు, పురుషుల ఆటపాటలతో, చప్పట్ల సందడితో మారుమోగిపోయాయి.మహిళలు సమూహాలుగా చేరి "హోలీ హోలీల రంగ హోలీ.. చెమ్మ ఖేలిరా హోలీ" అంటూ జానపద గీతాలు ఆలపిస్తూ, చెమ్మచెక్క ఆటలతో సందడి చేశారు.పాత పద్ధతులను మరువకుండా, గ్రామీణ సంస్కృతి ఉట్టిపడేలా సాగిన ఈ వేడుకలతో మండలంలో హోలీ సందడి నెలకొంది. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా పాల్గొని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, యూత్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని పండుగను విజయవంతం చేశారు.